PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 173 | విజయవాడ, శనివారం 25 జనవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 25 January 2025 | Rs

గళమెత్తిన సభ్యులపై వేటు

- వక్ఫ్ జెపిసి నుంచి 10 మంది ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్

7

చెపాక్‌లోనూ రాణించాల్సిందే

6

నేడు ఇంగ్లండ్‌తో రెండో టి20 • రాత్రి 7గం॥ల నుంచి

బడ్జెట్‌లో ఎపికి

ప్రాధాన్యత ఇవ్వండి

నిర్మలా సీతారామన్‌కు సిఎం చంద్రబాబు విజ్ఞప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

2025-26 ఆర్థిక సంవత్సరానికి ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. శుక్రవారం నాడిక్కడ కేంద్ర ఆర్థిక మంత్రిని కలుసుకున్న సిఎం ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. పోలవరం, అమరావతి అంశాలపై చర్చించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో వికసిత ఆంధ్రప్రదేశ్ - 2047 కలని సాకారం చేసేలా, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు (ముఖ్యంగా పోలవరం - అమరావతి) నిధులు కేటాయించాలని కోరారు. రెవెన్యూలోటు పూడ్చడం, విభజన హామీల అమలుకు నిధులు, ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితి, ఒక శాతం జిఎస్‌టి సెస్ విధింపు వంటి అంశాలపై వీరిరువురూ చర్చించారు. అలాగే నదుల అనుసంధానానికి నిధులు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నదుల అనుసంధానానికి సంబంధించి కొన్ని ప్రతిపాదనలను కేంద్రం ముందుంచింది.. విభజన హామీల్లో ప్రధానంగా విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు,. వెనుకబడిన జిల్లాల నిధులు వంటివి చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ అంశాల పైనా చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలుసుకుని వివిధ అంశాలపై చర్చించారు. సిఎం చంద్రబాబు వెంట కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, టిడిపి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ తదితరులు ఉన్నారు.

నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు నాయుడు

ఉండవల్లి చేరుకున్న సిఎం చంద్రబాబు

అమరావతి బ్యూరో: వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్రానికి చేరుకున్నారు. ఉదయం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు పలువురు రాష్ట్ర మంత్రులు, అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా ఉండవల్లి చేరుకున్నారు. ఉండవల్లి నివాసం వద్ద పలువురు మంత్రులు స్వాగతం పలికారు. మూడురోజులపాటు జరిగిన దావోస్ చర్చలు ఫలప్రదం అయ్యాయని, త్వరలోనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం 15 ప్రధాన అంతర్జాతీయ సంస్థలతో జరిపిన చర్చలు విజయంతమైనట్లు మంత్రులతో అన్నట్లు తెలిసింది. దావోస్‌లో ఒప్పందాలు జరిగాయా, లేక రాష్ట్రానికి వచ్చి ఒప్పందం చేసుకోవడానికి అంగీకారం కుదిరిందా అనేది సిఎం వెల్లడించాల్సి ఉంది. సిఎంతో మంత్రులు నారా లోకేష్, పరిశ్రమలశాఖ మంత్రి టిజి భరత్ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. లోకేష్ ఒకరోజు ఆలస్యంగా రానున్నారు. దావోస్‌లో చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన అక్కడే ఉండిపోయారు.

రాష్ట్రానికి దిగ్గజ సంస్థల సిఇఒలు

దావోస్‌లో జరిగిన సదస్సుల్లో జరిగిన చర్చల కొనసాగింపుగా పలు దేశాల ప్రతినిధులు, పలు సంస్థల సిఇఒలు, ఆయా దేశాల మంత్రుల బృందాలు త్వరలో రాష్ట్రంలో పర్యటిస్తారని అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకు ఆయా శాఖలు సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. ఉండవల్లిలోని తన నివాసంలో దావోస్ పర్యటనపై చర్చించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో ఆయా సంస్థలతో జరిగిన చర్చలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడంపై దృష్టిపెట్టాలని చెప్పారు. కంపెనీలతో నిరంతరం సమీక్షలు, సంప్రదింపులు జరపడం ద్వారా పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా చూడాలని, వీటిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు ఎం రవిచంద్ర, కార్తికేయ మిశ్రా, పిఎస్ ప్రద్యుమ్న పాల్గొన్నారు.

ఎల్గార్ పరిషత్ కేసు

రోనా విల్సన్, సుధీర్ ధవాలే విడుదల

ముంబయి : ఎల్గార్ పరిషత్-మావోయిస్టులతో సంబంధాల కేసులో నిందితులుగా ఉన్న రోనా విల్సన్, హక్కుల కార్యకర్త సుధీర్ ధవాలే శుక్రవారం బెయిల్‌పై విడుదలయ్యారు. సమారు ఏడేళ్ల క్రితం అరెస్టయిన వీరు ఇప్పటి వరకూ నవీ ముంబయికి సమీపంలోని తలోజ జైల్లో ఉన్నారు. ఈ కేసును విచారించే ప్రత్యేక ఎన్‌ఐఎ కోర్టులో బెయిల్ ఫార్మాలిటీస్ పూర్తయిన తరువాత మధ్యాహ్నం 1:30 గంటలకు ఇద్దరూ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నెల 8నే ఇద్దరికీ బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఉపా చట్టం కింద నమోదైన కేసులో అరెస్టయిన ఇద్దరూ 2018 నుంచి జైలులోనే ఉన్నారని, అయినా ఇంకా ఈ కేసులో విచారణ ప్రారంభం కాలేదని హైకోర్టు స్పష్టం చేసింది. అలాగే, 'ఈ కేసులో అభియోగాలు కూడా ఇంకా రూపొందించలేదు. ప్రాసిక్యూషన్ 300కు పైగా సాక్షులను ఉదహరించింది. కాబట్టి భవిష్యత్తులో కూడా విచారణ ముగిసే అవకాశం లేదు' అని వారికి బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు వ్యాఖ్యానించింది. కాగా ఈ కేసులో విల్సన్, ధావలేతో పాటు మరో 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో ఎనిమిది మంది వరవర రావు, సుధ భరద్వాజ్, అనంద్ తెల్తుంబ్డే, వెర్నాన్ గోంసల్వేస్, అరుణ ఫెర్రెయిరా, షోమా సేన్, గౌతమ్ నవ్లఖ, మహేష్ రౌత్‌లకు ఇప్పటి వరకూ బెయిల్ లభించింది. మళ్లీ వీరిలో రౌత్ బెయిల్‌కు వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో ఎన్‌ఐఎ పిటీషన్ వేసిన పిటషన్ పెండింగ్‌లో ఉండటంతో ఆయన ఇంకా జైలులో ఉన్నారు. ఈ కేసులో మరొక నిందుతుడు స్టాన్ స్వామి జ్యుడిషియల్ కస్టడీలో ఉండగానే 2021లో మరణించారు.

2017 డిసింబర్ 31న పుణేలో జరిగిన ఎల్గార్ పరిషత్ సమావేశాల్లో రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారనే ఆరోపణలతో ఈ కేసు నమోదు చేశారు. మహారాష్ట్ర పోలీసులు ఈ కేసు నమోదు చేసినా తరువాత ఈ కేసు విచారణను ఎన్‌ఐఎ నిర్వహిస్తుంది.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వద్ద జెసిబిలతో శిథిలాలను తొలగిస్తున్న సిబ్బంది

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

8 మంది మృతి, ఏడుగురికి గాయాలు

ముంబయి : మహారాష్ట్రలో భండారా జిల్లాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడులో 8మంది మరణించగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా వున్నట్లు అధికారులు తెలిపారు. పేలుడు జరిగిన సమయంలో ఆ సెక్షన్‌లో 14మంది ఉద్యోగులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఉదయం 10.30గంటల సమయంలో పేలుడు చోటు చేసుకుంది. పేలుళ్ళ శబ్దాలు దాదాపు 5కిలోమీటర్ల వరకు వినిపించినట్లు అక్కడి ప్రజలు చెబుతున్నారు. పేలుళ్ళ ధాటికి ఫ్యాక్టరీ పైకప్పు పూర్తిగా కుప్పకూలింది. పేలుళ్ళ కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ సంజయ్ కోల్తే తెలిపారు. శిథిలాల కింద మరికొంతమంది చిక్కుకుపోయి వుంటారని భావిస్తున్నట్లు చెప్పారు. జాతీయ విపత్తు నిర్వహణా బృందం, రాష్ట్ర విపత్తు నిర్వహణా బృందం, స్థానిక అగ్ని మాపక దళ సిబ్బంది, నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని భండారా పోలీసు సూపరింటెండెంట్ నూరల్ హసన్ తెలిపారు. ఇది పెద్ద ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ అయినందున చాలామంది లోపల వుండి వుంటారని అనుమానిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు ఏడుగురిని కాపాడామని, మరో ఆరేడుగురు శిథిలాల్లో చిక్కుకుని వుండవచ్చని భావిస్తున్నట్లు భండారా జిల్లా సమాచార కార్యాలయం ఎక్స్‌లో పోస్టు చేసింది.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ప్రమాదం పట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని రాజ్‌నాథ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

రేపు బైక్ ర్యాలీ

- జయప్రదం చేయాలని రైతులకు, కార్మికులకు 'వడ్డే' పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, రైతు కూలి, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆదివారం (ఈనెల 26న) రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడలో నిర్వహించనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వర రావు పిలుపునిచ్చారు. విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఉదయం పది గంటలకు రైల్వే స్టేషన్ నుండి ధర్నా చౌక్ వరకు జరగనున్న ఈ ర్యాలీలో రైతులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొనా లని కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారంకోసం నిరవధిక నిరాహాదీక్ష చేస్తున్న రైతు ఉద్యమ నాయకుడు దల్లేవాల్ ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. కేంద్రం తీసుకువస్తున్న నూతన మార్కెట్ విధానం, సహకార చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం, కార్పొరేట్లకు అనుకూలమైనవని, వీటిని వ్యతిరేకించాలని అన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్స్ అమలుకు పూనుకుంటోందని, 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందన్నారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్ర మాట్లాడుతూ ర్యాలీలో రైతులు, కార్మికులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. ర్యాలీ అనంతరం ధర్నా చౌక్‌లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఇఫ్టూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.పోలారి, రాష్ట్ర నాయకులు రామకృష్ణ, రైతు సంఘాల నాయకులు కెవివి ప్రసాద్, పి.జమలయ్య, మరీదు ప్రసాదబాబు, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు ఎం.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

- దేశ భవిష్యత్తు మార్చాలి
- రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతులో వి శ్రీనివాసరావు

వార్త 3లో..

నెల్లూరు నగరంలో కవాతు చేస్తున్న రెడ్‌షర్ట్ వలంటీర్లు

నగారా మోగిస్తున్న వి శ్రీనివాసరావు

అదానీకి శ్రీలంక భారీ ఝలక్

విద్యుత్ ఒప్పందం రద్దు • లంచం ఆరోపణల దెబ్బ..!

న్యూఢిల్లీ : అపర కుబేరుడు, ప్రధాని మోడీకి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన గౌతమ్ అదానీకి శ్రీలంక కొత్త ప్రభుత్వం ఊహించని భారీ షాక్ ఇచ్చింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో అదానీ సంస్థతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని అధికారికంగా రద్దు చేసుకున్నట్లు శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే సర్కార్ ప్రకటించింది. 2024 డిసెంబరులో గౌతమ్ అదాని పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లకు గాను అధికారులకు లంచం ఇచ్చారనే ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీలంక ఇంధన మంత్రిత్వశాఖ అధికారిక వర్గాలు వెల్లడించాయి. 2024 మేలో వాయువ్య ప్రాంతంలో ఇప్పటికీ నిర్మించని అదానీ పవన విద్యుత్ కేంద్రం నుంచి కిలోవాట్‌కు 0.0826 డాలర్ల చొప్పున విద్యుత్ కొనుగోలు చేయడానికి ఇదివరకు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. కాగా.. దిసనాయకే ప్రభుత్వం స్థానిక ప్రాజెక్టులపై దర్యాప్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా మొత్తం అదానీ ప్రాజెక్టును సమీక్షించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

అదానీ ప్రతిపాదన ఖర్చులో దాదాపు మూడింట రెండొంతుల ధరకే చిన్న పునరుత్పాదన ఇంధన సంస్థలు విద్యుత్ అందిస్తున్నాయి. దీంతో అదానీ ఒప్పందంపై ఆ దేశంలో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఈ క్రమంలో శ్రీలంకలో అవినీతిని నిర్మూలించి, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాననే హామీతో దిసనాయకే గతేడాది సెప్టెంబర్‌లో అధికారం చేపట్టారు. అదే విధంగా మన్నార్-పూనెరిన్ తీర ప్రాంతాల్లో అదాని 484 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు పర్యావరణానికి హానికరమంటూ పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేయడంతో అది పెండింగ్‌లో పడింది. లంచాలు ముట్టజెప్పి విద్యుత్ ఒప్పందాలు చేసుకుందని అదాని గ్రూపుపై నవంబర్ 19న అమెరికాలో కేసు నమోదైన విషయం తెలిసిందే. దీని ఆధారంగానే శ్రీలంక ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రభావంతో శుక్రవారం బిఎస్‌ఇలో అదానీ ఎనర్జీ షేర్ ధర 2.57 శాతం పతనమై రూ.789.95 వద్ద ముగిసింది.

ఖరీఫ్ రైతులకు నిరాశ

- వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు కాని ధరలు
- వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యయనంలో వెల్లడి

5

అమెరికాలో క్విడ్‌ప్రోకో !

- విరాళాలిచ్చిన కాలుష్యకారక కంపెనీలకు ట్రంప్ పట్టం
- పారిస్ ఒప్పందం నుంచి నిష్క్రమణ వాటి లబ్ధి కోసమే

7

ఫీల్డ్ అసిస్టెంట్ దారుణ హత్య

ప్రజాశక్తి - ఆలూరు

కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికేర గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్న (45)శుక్రవారం ప్రత్యర్థుల చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. మృతుని భార్య నాగలక్ష్మి వివరాల ప్రకారం... ఉపాధి పనుల కొలతలకు అధికారులు వస్తున్నారని ఫోన్ చేయగా ఈరన్న తన ద్విచక్రవాహనంపై పని ప్రదేశానికి వెళ్తుండగా మార్గమధ్యలో కారం పొడి చల్లి వేటకొడవళ్ళతో ఈరన్నను నరికి చంపారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం వదిలేసి తమకు అప్పగించాలని అధికార పార్టీకి చెందిన కొందరు వత్తిడి చేశారు. పది రోజుల్లో ఉద్యోగం వదిలేస్తానని ఈరన్న చెప్పినా ఈ దారుణానికి ఒడిగట్టారు. టిడిపికి చెందిన వీరబద్రగౌడ్ అనుచరులు దబ్బాల గాదిలింగ, గోవర్ధన్, రామదాసు, గోపి మరికొంతమంది ప్రోత్సాహంతో తన భర్తను చంపినట్లు మృతుని భార్య పేర్కొన్నారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

హత్యా రాజకీయాలు దారుణం: ఎమ్మెల్యే విరుపాక్షి

టిడిపి కూటమి ప్రభుత్వం హత్యా రాజకీయాలకు సహకరించడం దారుణమని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. హత్యకు గురైన ఈరన్న కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

सत्यमेव जयते

FFDC | TRAINING CFTI SERVICE – AGRA | CDGI ISO 9001:2015

GOVERNMENT OF INDIA
MINISTRY OF MICRO, SMALL & MEDIUM ENTERPRISES
OFFICE OF DEVELOPMENT COMMISSIONER (MSME), NEW DELHI

Applications are invited for the following posts:

- **Principal Director**, Fragrance & Flavour Development Centre (FFDC), Kannauj (U.P)
- **Director,** Central Footwear Training Institute (CFTI), Agra (U.P)
- **Principal Director**, Centre for Development of Glass Industry (CDGI), Firozabad (U.P)

A new challenging opportunity awaits to work as Principal Director/Director of Autonomous Bodies (Government of India Societies under Ministry of MSME)

We are looking for Energetic, Dynamic & Talented professionals having domain knowledge, skill sets & leadership qualities, who wish to leverage their experience & knowledge to deliver high results in the respective sector

The eligibility criteria, along with the detailed advertisement and application proforma, are available on the following websites: **www.dcmsme.gov.in, www.ffdcindia.org, www.cftiagra.org.in, and www.cdgiindia.net.**

If you are interested to work in a challenging environment, submit the duly filled application form, along with the supporting documents as per the proforma provided in the detailed advertisement on the websites mentioned above. The application should be sent through speed/registered post only to the address below, and should reach by **24th February 2025.**

Additional Development Commissioner (TC), Office of the Development Commissioner (MSME), Room No. 717, 7th Floor, A-Wing, Nirman Bhawan, Maulana Azad Road, New Delhi-110011

Note: Separate applications should be submitted for each post or location you are applying for. The envelope containing the application must be clearly marked with the position and location applied for*****

CBC 25113/12/0154/2425

సంపన్నులకే 'పర్యాటకం'

సామాన్యులకు ఎండమావే!

కొండలు, నదులు, సముద్రాలు కార్పొరేట్ల పాలు

షేక్ ఖాజావలి

విజయవాడలోని భవానిద్వీపం గురించి ఒకసారి నెట్‌లో సెర్చి చేయండి. ఎంట్రీ ఫీజు లేనే లేదని కనిపిస్తుంది. కానీ, కృష్ణానదిని దాటి ద్వీపంమీద అడుగుపెట్టాలంటే బోటు సేవల కోసం నిర్ధేశించిన రుసుం చెల్లించాల్సిందే! ఒక్కసారి ద్వీపంమీద అడుగుపెట్టామా... మంచి నీటితో సహా ప్రతిదానికి ఖరీదు కట్టాల్సిందే! కనీసం రెండు, మూడు వేల రూపాయలన్నా ఖర్చు చేయనిదే నలుగురు సభ్యులున్న కుటుంబం అక్కడి నుండి తిరుగుముఖం పట్టలేదు. అందుకే, విజయవాడ వాసులు కూడా ఎప్పుడో కానీ, అటువైపు చూడరు ! భవానీ ద్వీపం పాక్షికంగానే ప్రైవేటీకరణ జరిగింది. ఇక పూర్తిస్థాయి కార్పొరేటీకరణ జరిగితే పరిస్థితి ఊహించుకోండి!

దేశంలోనే 974 కిలోమీటర్లున్న మూడవ అతి పెద్ద సముద్ర తీరం మన సొంతం. బౌద్ధ సర్క్యూట్‌లు, దేవాలయాలు, ఎత్తైన కొండలు, వివిధ సాగు, తాగునీటి ప్రాజెక్టులు, నదులు, గుహలు, వన్యప్రాణుల అభయారణ్యాలు, పాపికొండలు, కడియం నర్సరీలు... ఇలా ఆహ్లాదకరమైన ప్రదేశాలుండడం రాష్ట్ర ప్రత్యేకత. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్వర్ణాంధ్ర-2047 విజన్‌లోని టూరిజం పాలసీ అమలులోకి వస్తే ఈ వనరులన్నీ కార్పొరేట్ల పాలుకానున్నాయి. 2024-2029లో పెట్టుబడులతో భారీ ఎత్తున పర్యాటక ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు తెలిపింది. ఆర్థిక వృద్ధి, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాల లక్ష్యంగా ఈ విధానాన్ని రూపొందించినట్లు, రాష్ట్ర స్థూల విలువ ఆధారిత (జివిఎ) పర్యాటక రంగ వాటాను 4.6 శాతం నుండి 8 శాతం, ఉద్యోగ కల్పన 12 నుండి 15 శాతం పెంపు లక్ష్యంగా ఈ పత్రంలో పేర్కొన్నారు.

అభివృద్ధి ఇలా...

విజన్‌లో భాగంగా ఎకో టూరిజం, క్రూయిజ్ టూరిజం, బీచ్ సర్క్యూట్‌లు, బ్యాక్ వాటర్ టూరిజం, టెంపుల్ టూరిజం, హెలీ టూరిజం, సీప్లేన్ టూరిజం అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖ, అమరావతిలోని నాగార్జునకొండలను బుద్దిస్ట్ సర్క్యూట్‌లుగా, విశాఖ, శ్రీకాకుళం, కాకినాడ, నెల్లూరు, మచిలీపట్నంలను బీచ్ సర్క్యూట్‌లుగా అభివృద్ధి చేయాలని భావిస్తోంది. అరకు-లంబసింగి, విశాఖ, రాజమహేంద్రవరం, కోనసీమ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో సీప్లేన్ ప్రారంభించాలని, ఫిల్మ్ టూరిజం కోసం షూటింగ్ ప్రాంతాలను గుర్తించాలని, ప్రతి ఏటా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం కేలండర్ రుపొందించాలని పేర్కొంది. ఇటీవల ముఖ్యమంత్రి విజయవాడ నుండి శ్రీశైలం వరకు కృష్ణానదిలో సీ ప్లేన్ ద్వారా పర్యటించి పర్యాటక ఔత్సాహికుల్లో ఉత్తేజం నింపే ప్రయత్నం చేశారు. అయితే ప్రభుత్వం దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయనప్పటికీ... ఒక వైపు ప్రయాణానికి ఓ వ్యక్తికి రూ.12 వేలు ఖర్చవుతుందని అంచనా. యుఎన్‌డబ్ల్యుటిఒ, వరల్డ్ ఆఫ్ టూరిజం కౌన్సిల్, ఫసిఫిక్ ఆసియా ట్రావెల్ అసోసియేషన్ వంటి విదేశీ టూరిజం సంస్థలతో ఒప్పందాలు చేసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. రూ.6,500 కోట్ల పెట్టుబడులతో హోటళ్లు, రిసార్ట్‌లు, 25 వేలకు పైగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫిబ్రవరిలో డిపిఆర్‌లు సిద్ధమవుతున్నాయి. క్లబ్ మహీంద్రా, ఒబెరాయ్, తాజ్, రాడిసన్, ఆటోస్మియర్ వంటి సంస్థలు వీటి ఏర్పాటుకు ముందుకొచ్చాయని ప్రభుత్వం చెపుతోంది.

టెంపుల్ టూరిజం

రాష్ట్ర పర్యాటక ఆదాయంలో 70 శాతం టెంపుల్ టూరిజం నుండే వస్తోంది. దీన్ని మరింత విస్తరించేందుకు ప్రముఖ దేవాలయాలన్నింటికీ రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా దేవాలయ సమీప ప్రాంతాల్లో హోటళ్లు, రిసార్టుల కోసం కార్పొరేట్లకు, ఆధ్యాత్మిక సంస్థలకు ప్రభుత్వం పెద్దఎత్తున భూ పందేరం చేయనుంది. స్పెషల్ ప్యాకేజిలలో 'ఆధ్యాత్మిక టూరిస్టు'లకు వివిఐపిల స్థాయిలో ప్రత్యేక దర్శనాలుంటే, సామాన్య యాత్రికులు క్యూలైన్లలో మగ్గిపోవాల్సిందేనన్న ఆందోళన కూడా వుంది.

భూముల పందేరం

ఈ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేవారికి భూములతో పాటు భారీగా రాయితీలివ్వనున్నట్లు ప్రకటించింది. మూడు, నాలుగేళ్లలో రూ.250 కోట్ల నుండి రూ.500 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేవారికి 'ఇన్వెస్టర్ ఫ్రెండ్లీగా ఎటువంటి వివాదం లేని భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అంతేగాక, భూ మార్పిడి రుసుం వందశాతం, స్టాంపు డ్యూటీ 100శాతం, పరిశ్రమలకు అందించే విద్యుత్ టారిఫ్ అమలు, ఐదేళ్లపాటు ఎలక్ట్రిసిటీ డ్యూటీ, ఏడేళ్లపాటు రాష్ట్ర జిఎస్‌టి మినహాయింపు అదనం.

భవానీ ద్వీపం

ఇప్పటికే పలు ప్రాజెక్టుల్లో ప్రధానంగా గిరిజన ప్రాంతం, ప్రకృతి అందాలకు నిలయమైన పాడేరు, అరకు, లంబసింగి, బొర్రాగుహలు, పద్మాపురం గార్డెన్స్ వంటి చోట్ల రిసార్టులు, హోటళ్లు, ఇతర వ్యాపారాలతో గిరిజనేతరులు చొరబడిన సంగతి తెలిసిందే! 'అడ్వెంచర్ టూరిజం' అమలుతో ఈ పరిస్థితి మరింత తీవ్రం కానుందన్న ఆందోళన వ్యక్తమౌతోంది. మంగినపూడి బీచ్‌లో 80 ఎకరాల తీర ప్రాంతాన్ని ప్రయివేట్ సంస్థలకు అప్పచెప్పి రిసార్టులు, హోటళ్లు, మ్యూజియం, పార్కులు నిర్మించడానికి పథకం రూపొందిస్తున్నారు.

ఇవి ఆందోళనలు...

టూరిజాన్ని ప్రయివేటుకు అప్పగించడమంటే, సామాన్య పర్యాటకులపై భారం మోపడమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రవేశ, ఇతర ఫీజులు పెద్దమొత్తంలో పెరుగుతాయి. ఇప్పటికే సూర్యలంక, రామవరం, రుషికొండ, కాకినాడ, మైపాడు బీచ్‌ల వద్ద పర్యాటకుల వాహనాల నుంచి రుసుం వసూలు చేస్తున్నారు. క్రమేపీ వాకర్లతో పాటు బీచ్‌ను సందర్శించే వారి నుంచి రుసుం వసూలు చేస్తారని అంటున్నారు. ఇటీవల సూర్యలంక బీచ్ వద్ద ఈ తరహా ప్రయత్నానికి స్థానికుల నుండి ప్రతిఘటన ఎదురుకావడంతో విరమించుకున్నారు. కడప జిల్లా గండికోటను సందర్శించే ప్రతి వ్యక్తీ వంద రూపాయల చొప్పున చెల్లిస్తేనే లోపలకు అనుమతిస్తున్నారు. భవిష్యత్తులో ఈ తరహా ఛార్జీలు రాష్ట్రమంతా అమలులోకి రానున్నాయి.

ఎడి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న బాలకృష్ణ, నాయకులు

చేనేతల సమస్యల పట్ల నిర్లక్ష్యం

- తక్షణమే రూ.రెండువేల కోట్లు కేటాయించాలి
- ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ
- చేనేత జౌళి శాఖ కార్యాలయాల వద్ద ధర్నా

ప్రజాశక్తి- యంత్రాంగం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని, తక్షణమే చేనేత రంగానికి రూ. రెండు వేల కోట్లు కేటాయించాలని, టిడిపి కూటమి నాయకులు చేనేత కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చీరాల, గుంటూరు, ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లా మచిలీపట్నం జిల్లాల ఎడి కార్యాలయాల వద్ద చేనేత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

చీరాలలో ధర్నానుద్దేశించి సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.బాలకృష్ణ మాట్లాడుతూ.. చేనేతల సమస్యల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, అధికారంలోకి రాకముందు చేనేతలకు అనేక హామీలు ఇచ్చారని, అధికారం చేపట్టాక వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో చేనేతలు అత్యధిక సంఖ్యలో ఉన్న చీరాల, మంగళగిరి ప్రాంతాల్లో కొంతకాలంగా మాస్టర్ వీవర్ల వద్ద పెద్ద ఎత్తున చేనేత నిల్వలు పెరిగిపోయాయన్నారు. దీంతో కోట్లాది రూపాయల విలువైన నేతవస్త్రాలు మిగిలిపోయాయని తెలిపారు. ఈ కారణంగా మాస్టర్ వీవర్లు చేనేత కార్మికులకు పని తగ్గించారన్నారు. అసలే మజూరీలు తక్కువైన నేపథ్యంలో పని లేకపోవడంతో చేనేత కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. చేనేత రంగ సమస్యలపై ఎన్ని పర్యాయాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా నేత వస్త్రాల నిల్వల కొనుగోలుకు ఎలాంటి ప్రయత్నమూ జరగలేదన్నారు. చేనేతపై జిఎస్‌టి పూర్తిగా రద్దు చేయాలని, 30 శాతం రిబేటు సంవత్సరం మొత్తం కొనసాగించాలని, చేనేతకు రూ.రెండు వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముందుగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి గడియార స్తంభం సెంటర్, ముక్కోణపు పార్కు సెంటర్, రైల్వేస్టేషన్ వద్ద ఉన్న చేనేత జౌళి శాఖ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ధర్నా అనంతరం ఎడి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ధర్నాకు భట్టిప్రోలు, ఐలవరం, అనగాల, రాజోలు, ఈపురుపాలెం, చీరాల పలు ప్రాంతాల నుండి చేనేతలు హాజరయ్యారు. గుంటూరు ఎసి కాలేజీ వద్ద ఉన్న చేనేత జౌళి శాఖ ఎడి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా శివదుర్గారావు మాట్లాడుతూ..ప్రభుత్వాల విధానాల వల్ల చేనేత కార్మికులు ఆకలిచావులు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందచేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని కలెక్టరేట్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎడికి వినతిపత్రం అందజేశారు. ఏలూరులోని శనివారపుపేటలోని వీవర్స్ కాలనీలో ఆందోళన చేపట్టిన అధికారులకు వినతిపత్రం అందజేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకుల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు.

సిఎం పర్యటనకు పర్యవేక్షణ బృందాలు

- నాలుగు జోన్లలో ఏర్పాటు
- ఉత్తర్వులు విడుదల చేసిన మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాల పర్యటన నేపథ్యంలో పర్యవేక్షణకు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న బృందాల్లోనూ స్వల్ప మార్పులు చేశారు. దీనిపై సాధారణ పరిపాలనశాఖ (పొలిటికల్) ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి జిల్లాల్లో పర్యటించే సమయంలో ముందుగా తీసుకోవాల్సిన చర్యలపై ఈ బృందాలు పర్యవేక్షణ చేస్తాయి. వీటిల్లో రెవెన్యూ, పోలీసు, ప్లానింగు, సమాచారశాఖ అధికారులు సభ్యులుగా ఉంటారు. జోన్-1 పరిధిలో ఎస్‌డిసి పి శేషశైలజ, ప్లానింగ్ విభాగం డైరెక్టర్ కె చంద్రశేఖర్, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ డిప్యూటీ డైరెక్టర్ కె శివపోతురాజు, సమాచారశాఖ ఆర్‌జెడి వి మణిరామ్ సభ్యులుగా ఉంటారు. జోన్-2 పరిధిలో భూసేకరణ అడిషనల్ అసిస్టెంట్ కమిషనర్ టి వేణుగోపాల్, ప్లానింగ్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ఎస్ఎస్‌వి కృష్ణారావు, అదనపు ఎస్‌పి సిహెచ్‌వివి మల్లికార్జున, డిఎస్‌పి బి రాజకుమార్, సమాచారశాఖ అధికారి పి శ్రీధర్‌రెడ్డి సభ్యులుగా ఉన్నారు. జోన్-3లో డివి శివరామ్‌ప్రసాద్, ఎం శ్రీనివాసరావు, ఎస్‌వి రమణ, జె శాంతారావు, టి నాగరాజ, జోన్-4లో ఎం రామసుబ్బయ్య, కె ప్రకాష్, ఎ రాఘుబాబు, ఎస్ మహబూబ్ బాషా సభ్యులుగా ఉన్నారు. సిఎం పర్యటనకు సంబంధించి ముందస్తుగా ఈ బృందాలన్నీ విభాగాలతో సమన్వయం చేసుకోవడంతోపాటు, అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రైల్వే ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- విజయవాడ డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట మజ్దూర్ నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైల్వేలో ఇంజినీరింగ్ కార్మికుల, సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు విజయవాడ డిఆర్‌ఎం కార్యాలయం ఎదుట శుక్రవారం ఆ యూనియన్ నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజనల్ సెక్రటరీ లీలా మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ విభాగంలో వందలాది ఖాళీలను భర్తీ చేయకపోవడంతో సిబ్బందిపై అదనపు భారం పడుతుందన్నారు. విజయవాడ- గూడూరు సెక్షన్ మూడో లైన్, విజయవాడ -మచిలీపట్నం - నరసాపురం డబుల్ లైన్ కావడంతో దానికి తగ్గట్టుగా పోస్టులను పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. కీమెన్ల ట్రాక్ బీట్‌లెంగ్త్‌లను తగ్గించాలని, లాటర్ ఇండక్షన్ నోటిఫికేషన్ ద్వారా ఇంజినీరింగ్ సిబ్బందికి మిగిలిన విభాగాల్లో ప్రవేశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. చదువుకున్న కార్మికులకు జిడిసిఇ/ఎల్‌డిసిఇ ద్వారా సిసిటిసి, స్టేషన్ మాస్టర్ ట్రైన్ మేనేజరు పోస్టులకు అవకాశం కల్పించాలన్నారు. ఎస్-ఎస్ఇ, జెఇ పోస్టులను డీ సెంట్రలైజ్ చేసి డివిజన్ వారీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. హింద్ మజ్దూర్ సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రైల్వేలో అత్యంత కీలకమైన ఇంజినీరింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శన, ధర్నాలో డివిజనల్ ప్రెసిడెంట్ కె రామగుప్త, డివిజన్ కోశాధికారి ఆర్‌ఎం లక్ష్మి, సహాయ డివిజనల్ కార్యదర్శులు శేఖర్‌బాబు, విజయ్‌కుమార్, పాములు, తివారి, అనకాపల్లి నుంచి గూడూరు వరకు అన్ని బ్రాంచ్‌ల్లోని ఇంజినీరింగ్ సిబ్బంది, మజ్దూర్ యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం డిఆర్‌ఎం నరేంద్ర పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎంటిఎస్ అమలు చేయాలి

- ఆప్కాస్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సంస్థల్లోని అవుట్‌సోర్సింగ్, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్రశిక్షా తదితర అన్ని ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎంటిఎస్ విధానం అమలు చేయాలని ఆప్కాస్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు ఆప్కాస్ ఎమ్‌డికి ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి చినబాబు, పి వెంకటసుబ్బయ్య శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.5 లక్షల మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు గతంలో కాంట్రాక్టర్ల ద్వారా పనిచేశారని గుర్తుచేశారు. కాంట్రాక్టర్లు సక్రమంగా వేతనాలు చెల్లించకపోవడం, రెన్యూవల్‌కు డబ్బులు వసూలు చేయడం, పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా జమ చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. ఆప్కాస్ ఏర్పడిన తరువాత ఈ సమస్యలు లేకుండా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఆప్కాస్‌ను రద్దు చేయబోతున్నారన్న వార్తలు ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ల బారిన పడకుండా ఆప్కాస్‌లో ఉద్యోగులను కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని కోరారు. ప్రతి ఆరు నెలలకోసారి కరువుభత్యం చెల్లించాలని, సిక్ లీవులు అమలు చేయాలని తెలిపారు. కారుణ్య నియామకాలు ఇవ్వాలని కోరారు. అందరికీ ఆప్కాస్ నుంచి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు.

కూలిన టెర్మినల్‌లోని ఒక భాగం

మధురపూడి ఎయిర్‌పోర్టులో కూలిన టెర్మినల్

ప్రజాశక్తి - కోరుకొండ

తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలం మధురపూడి విమానాశ్రయంలో నిర్మాణంలో ఉన్న టెర్మినల్‌లో కొంత భాగం కూలిపోయింది. రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని మధురపూడి విమానాశ్రయానికి ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.350 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులకు గతేడాది డిసెంబర్‌లో పౌర విమానయాన శాఖ మంత్రి ప్రారంభోత్సవం చేశారు. అప్పటి నుంచి పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న టెర్మినల్‌ను ఆనుకుని మరో భారీ టెర్మినల్‌ను నిర్మిస్తున్నారు. శుక్రవారం టెర్మినల్ నిర్మాణంలో భాగంగా ఇనుపగడ్డర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమయంలో ఒక్కసారిగా టెర్మినల్‌లోని కొంత భాగం కూలిపోయింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదమూ జరగలేదు. కూలిన ఇనుప గడ్డర్లను క్రేన్లతో తొలగిస్తున్నారు. ఈ ప్రమాద విషయమై ఎయిర్‌పోర్టు అధికారులు ఎలాంటి ప్రకటనా చేయలేదు.

సోషల్ మీడియాను వాడుకోండి

- వైసిపి నాయకత్వానికి సజ్జల సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకుని, సోషల్ మీడియాను వాడుకుని సమర్ధవాదన వినిపించే దిశగా నాయకులు సిద్ధమవ్వాలని వైసిపి ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కోరారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన వైసిపి అధికార ప్రతినిధులు, మీడియా అనుబంధ సంఘాల నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మాట్లాడారు. వైసిపిపై జరుగుతున్న విషప్రచారాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉందని, జగన్ ఆలోచనలు, ఆచరణను ప్రజల్లో వినిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలు వ్యక్తం చేసే భావనలను వినియోగించుకోవాలని, అవి సమాజంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంటాయని అన్నారు. అధికార పార్టీ పూర్తిగా ప్రచారంతోనే నడుస్తోందన్నారు. వైసిపిలో కొత్తగా బాధ్యతలు, పదవులు స్వీకరించిన వారు ధైర్యంగా అధికార కూటమి నాయకత్వాన్ని ఎదుర్కోవాలని సూచించారు.

జగన్‌పై హత్యాయత్నం కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు విచారణ మళ్లీ వాయిదా పడింది. విశాఖలోని ఎన్ఐఎ కోర్టులో ఈ కేసు శుక్రవారం విచారణకు రాగా.. బెయిల్ మీద ఉన్న ముద్దాయి జనపల్లి శ్రీనివాస్ తన న్యాయవాది అబ్దుల్ సలీంతో కలిసి కోర్టుకు హాజరయ్యారు. ఫిర్యాదుదారు, బాధితుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కోర్టుకు హాజరుకాకపోవడంతో కేసు వచ్చే నెల 21కి వాయిదా పడింది. ఈ సందర్భంగా కోర్టు వద్ద విశాఖ దళిత సంఘాల కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు మీడియాతో మాట్లాడుతూ ఈ కేసులో నిందితుడు శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరై సంవత్సరం కావొస్తోందన్నారు. మూడేళ్లుగా సాక్ష్యం చెప్పడానికి జగన్‌మోహన్‌రెడ్డి రాకపోవడం వల్ల కేసు ముందుకు కదలడంలేదని తెలిపారు. ఇలా పలుమార్లు కోర్టు వాయిదాకు గైర్హాజరయ్యే వారిని కోర్టు ధిక్కారణగా పరిగణించాలని కోరారు.

ప్రయివేటీకరణ ఉండదని ప్రకటించాలి

- విశాఖ ఉక్కుపై సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రధాని మోడీతో రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ప్రకటన చేయించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. సొంత గనులు కేటాయింపునకు, ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. పై డిమాండ్లతో కూడిన పోస్టర్‌ను శుక్రవారం జగదాంబలోని ఎన్‌పిఆర్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ భీమవరంలో మీడియాతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ జరగదని చెప్పారని, ఇది పాత ప్రకటన తప్ప కొత్తదేమీకాదని తెలిపారు. కేంద్ర మంత్రివర్గం 2021 జనవరి 27న విశాఖ ఉక్కును నూరు శాతం స్ట్రాటజిక్ సేల్ పేరున ప్రయివేటీకరిస్తున్నట్లు ప్రకటించిందని, ఇదే మంత్రివర్గం ఈ నిర్ణయాన్ని రద్దు చేస్తూ ప్రకటన చేయాలని, వారితో కేంద్ర మంత్రి ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని, అధికారులు, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలని, కార్మికుల తొలగింపును నిలిపివేయాలని కోరారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జగ్గునాయుడు తదితరులు

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు 30 వేల కోట్లు భారీ అప్పులు, నష్టాలు ఉన్నాయని, దీనిని లాభాల బాట పట్టించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి ప్రకటించారని, ఆ పరిస్థితికి కారణాన్ని ఆయన ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్‌రంగ స్టీల్‌ప్లాంట్లకు సొంత గనులు కేటాయించారని, మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయింపునకు కేంద్రం, ముఖ్యమంత్రి ఆరాటపడుతున్నారని, విశాఖ ఉక్కు గురించి ఎందుకు అడగడంలేదో సమాధానం చెప్పాలన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు లేకపోవడంతో ప్రతి ఏటా రూ.30 వేల కోట్లు అదనంగా ఖర్చవుతోందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేసుకోవడానికి సెయిల్ ఒప్పుకోవడంలేదని మంత్రి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. ఈ వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించేందుకు లక్షలాది కరపత్రాలు, పోస్టర్లు ముద్రించి ప్రజల్లో విస్తృతంగా క్యాంపెయిన్ చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.గంగారావు, బి.పద్మ, ఆర్‌కెఎస్‌వి కుమార్, వి.కృష్ణారావు, జిల్లా కమిటీ సభ్యులు బొట్టా ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

కౌలు రైతులకు బ్యాంకు రుణాలు

- స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా సిసిఆర్‌సి కార్డులు పొందిన కౌలు రైతులందరూ బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ కో-ఆర్డినేటర్ డి శ్రీనివాస్ పేర్కొన్నారు. వడ్డేశ్వరంలోని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో రెండరు రోజుల నుంచి జరుగుతున్న సమావేశంలో శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిసిఆర్‌సి కార్డుతోపాటు ఆధార్ కార్డు ఉంటే బ్యాంకు రుణాలు తీసుకోవడానికి సరిపోతుందన్నారు. రిజర్వు బ్యాంక్ గైడ్‌లైన్స్ ప్రకారం ఎటువంటి హామీ లేకుండా రెండు లక్షలు రుణం తీసుకోవచ్చన్నారు. కౌలు రైతులను ఆదుకోవడం బ్యాంకుల బాధ్యత అని అన్నారు. కౌలు రైతులు ప్రైవేట్‌లో అప్పులు తీసుకుని వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. సిసిఆర్‌సి కార్డుపై భూ యజమాని సంతకం అవసరం లేదన్నారు. తీసుకున్న అప్పు సంవత్సరంలోగా తిరిగి చెల్లిస్తే వడ్డీ ఉండదన్నారు. ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ.. కౌలు రైతులకు, బ్యాంకులకు వారధిగా కౌలు రైతు సంఘం నాయకులు వ్యవహరిస్తారని, కౌలురైతులకు రుణాలిచ్చే విషయంలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, పంచకర్ల రంగారావు, వళ్ల రాజబాబు, బైరగాని శ్రీనివాసులు, మోర్త రాజశేఖర్, ఎం రామాంజనేయులు పాల్గొన్నారు.

దేవాదాయశాఖ కార్యదర్శిగా వినయ్‌చంద్

- కమిషనరుగా రామచంద్రమోహన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేవాదాయశాఖ కార్యదర్శిగా వి వినయ్‌చంద్, దేవాదాయశాఖ కమిషనరు (ఎఫ్ఎసి)గా కె రామచంద్రమోహన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వినయ్‌చంద్ మాట్లాడుతూ.. తనకున్న పరిపాలనా అనుభవం దేవాదాయశాఖ అభివృద్ధికి, యాత్రికులకు మెరుగైన సేవలందించడంలో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం వీరిద్దరూ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

రవాణా శాఖ అధికారిపై సరెండర్ వేటు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైఎస్ఆర్ జిల్లా రవాణా శాఖలో కీచక అధికారిపై సరెండర్ వేటు పడింది. రెండు రోజుల క్రితం కడప రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఓ మహిళా ఉద్యోగినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఉదంతం గురువారం రాత్రి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జిల్లా రవాణా శాఖలో పని చేస్తున్న మహిళా ఉద్యోగి భర్త పొరుగు జిల్లాలో పని చేస్తున్న విషయం తెలుసుకుని సదరు ఉద్యోగిని ఇంటికి వెళ్లి వేధించాడు. దీంతో, అతడికి మహిళా ఉద్యోగి కుటుంబ సభ్యులు దేహశుద్ధి చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన పట్ల రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సీరియస్‌గా స్పందించారు. దీంతో రవాణా శాఖ ఉన్నతాధి కారులు ఆగమేఘాల మీద సరెండర్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. లైంగిక వేధింపుల ఘటనపై జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ బి.కృష్ణవేణి ఆధ్వర్యంలో శుక్రవారం విచారణ చేపట్టారు. లైంగిక వేధింపుల ఘటనకు సంబంధించి సదరు ఉన్నతాధికారి వ్యవహార సరళిని సిసి ఫుటేజి ఆధారంగా పరిశీలించారు. అనంతరం ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు తెలుస్తోంది.

నేడు ఎంపి పదవికి రాజీనామా : విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజకీయాల నుండి తప్పుకుంటున్నట్లు వైసిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు వి విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. శనివారం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా సమర్పిస్తానని పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీలోనూ చేరడం లేదని, వేరే పదవులు, ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేయడం లేదని తెలిపారు. ఈ నిర్ణయం పూర్తిగా వ్యక్తిగతమని, ఎలాంటి ఒత్తిళ్లూ లేవని వివరించారు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా తనను ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉంటానని తెలిపారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు జగన్‌కు, భారతికి కృతజ్ఞతలు చెప్పారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్‌లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా శక్తివంచన లేకుండా కృషి చేశానని, కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వారధిలా ఉన్నానని తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్ షా మనోధైర్యాన్ని ఇచ్చారని చెప్పారు. టిడిపితో రాజకీయంగా విభేధించానని, చంద్రబాబు కుటుంబంతో తనకు వ్యక్తిగత విభేదాలు లేవని పేర్కొన్నారు. పవన్‌కల్యాణ్‌తో చిరకాల స్నేహం ఉందని ఎక్స్‌లో పోస్టు చేశారు. భవిష్యత్తులో వ్యవసాయం చేసుకుంటానని తెలిపారు.

కోలాహలంగా హేలాపురి బాలోత్సవం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్, సిటీ, తణుకు

రకరకాల వేషధారణల్లో విద్యార్థులు, ఆటలు, పాటలు, సరదాలు, కేకలు, కేరింతలతో హేలాపురి బాలోత్సవం ఐదో పిల్లల సంబరాలు తొలిరోజు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రమైన ఏలూరు శివార్లలోని వట్లూరులో సిద్ధార్థ క్వెస్ట్ స్కూల్‌లో బాలోత్సవం ప్రారంభం సందర్భంగా ఎన్‌సిసి లెఫ్టినెంట్ కల్నల్ రిబేష్‌సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉష గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్ అధినేత ఉషా బాలకృష్ణ బాలోత్సవం జెండాను ఆవిష్కరించారు.

బాలోత్సవ ప్రారంభ సభలో తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణకు మెమెంటో ఇచ్చి సత్కరిస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు

బాలోత్సవం ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపీమూర్తి, జాయింట్ కలెక్టర్ పి ధాత్రిరెడ్డి హాజరై మాట్లాడారు. పిల్లల మీద చదువుకోవాలని ఒత్తిడి పెట్టడం సరికాదని, పదో తరగతిలో వందకి వంద శాతం మార్కులు వచ్చినా విద్యార్థులు జీవితంలో పైకి వస్తారనే గ్యారెంటీ ఏం లేదని అన్నారు. పిల్లలకు దేనిలో అభిరుచి ఉందో దానిపైన ఎక్కువ శ్రద్ధ చూపిస్తే వారు జీవితంలో మంచి స్థానానికి రావడానికి ఆస్కారం ఉందని అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి గోపీమూర్తి మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచి శాస్త్రీయ దృక్పథం అలవాటు చేస్తే దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దబడతారన్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ పిల్లల సంబరాలకు 170 స్కూళ్ల నుంచి సుమారు పది వేల మంది విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. సిఆర్‌రెడ్డి కళాశాల జనరల్ సెక్రటరీ మాగంటి ప్రసాద్, నెక్స్‌జెన్ సంస్థ ఎండి అడుసుమల్లి వెంకట సుబ్రహ్మణ్యం, నాగ హనుమాన్ సంస్థ డైరెక్టర్ పి భాస్కర్, సిద్ధార్థ స్కూల్ డైరెక్టర్ కోనేరు సురేష్‌బాబు మాట్లాడారు.

సృజనాత్మకతను వెలికితీసేలా బాలోత్సవం : ఎమ్మెల్యే రాధాకృష్ణ

పశ్చిమగోదావరి జిల్లా తణుకులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రెండో పిల్లల సంబరాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత , పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు బాలోత్సవం జెండాను, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాలోత్సవ కమిటీ అధ్యక్షులు పిఎల్ నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే రాధాకృష్ణ, ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు బాలోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పి దక్షిణామూర్తి, నేత ఎస్‌వి శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ దక్షుడు
కామ్రేడ్ ఎల్‌బిజి

కామ్రేడ్ లావు బాలగంగాధరరావు ... తెలుగునాట మహోన్నతమైన కమ్యూనిస్టు నాయకుల్లో ఒకరు. చిన్నతనంలోనే వామపక్ష రాజకీయాల పట్ల ఆకర్షితుడై 17 ఏళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. ఎన్నో నిర్బంధాలను, ఒడుదుడుకులను ఎదుర్కొని తన తుదిశ్వాస విడిచే వరకు విప్లవ కమ్యూనిస్టుగా నిలిచారు. 1937లో నిర్వహించిన కొత్తపట్నం రాజకీయ పాఠశాల ఒక నెలపాటు కొనసాగింది. బ్రిటీష్ పాలకులు ఆ పాఠశాలపై దాడి చేయడంతో 11 రోజులలోపు దానిని ముగించాల్సి వచ్చింది. ఆ పాఠశాలలో పాల్గొన్నవారిలో ఎల్‌బిజి ఒకరు. స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనే కాలం అది. కాంగ్రెస్ మితవాద వైఖరితో విసిగిపోయిన అనేకమంది యువకులు వామపక్ష భావాల వైపు ఆకర్షితులయ్యారు. డిటెన్షన్ వ్యవస్థకు వ్యతిరేకంగా మాకినేని బసవపున్నయ్య నాయకత్వంలో సాగిన విద్యార్థి ఉద్యమంలో ఎల్‌బిజి చురుగ్గా పాల్గొన్నారు. తక్కువ వ్యవధిలోనే చురుకైన విద్యార్థి నాయకుడిగా ఎదిగాడు. 1938లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరి, 1942లో పూర్తికాలం కార్యకర్త అయ్యారు.

సోవియట్ రష్యాపై నియంత హిట్లర్ దాడి ప్రారంభించిన నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ ఫాసిజం వ్యతిరేకతను తన ప్రాథమిక కర్తవ్యంగా తీసుకుంది. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని కొనసాగించడానికి కమ్యూనిస్టులు ప్రజల రోజువారీ సమస్యలపై పనిచేశారు. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా ఉన్నారు. కమ్యూనిస్టుల పనికి అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించింది. కమ్యూనిస్టుల గురించి పచ్చి అబద్ధాలను ప్రచారం చేసింది. కమ్యూనిస్టులు సభలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించినప్పుడల్లా భౌతిక దాడులకు తెగబడింది. అలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు పార్టీ వందలాది యువ కామ్రేడ్లతో ఒక స్వచ్ఛంద దళాన్ని ఏర్పాటు చేసింది. ఆ వలంటీర్ బ్రిగేడ్లలో ఎల్‌బిజి ముఖ్యమైన పాత్ర పోషించారు.

1943లో బందరు కాలువలో పూడిక తొలగింపు కమ్యూనిస్టు పార్టీ చేపట్టింది. వేలాదిమంది యువ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీని ద్వారా పార్టీ ప్రజల్లో అపారమైన ఆదరణ పొందింది. కొత్త ప్రాంతాలకు తన ప్రభావాన్ని విస్తరించగలిగింది. 1944లో విజయవాడలో జరిగిన అఖిల భారత కిసాన్ సభ సందర్భంగా లక్షలాది మంది జన సమీకరణలో ఇది ప్రతిబింబించింది.

కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేయాలంటే కష్ట నష్టాలకు, త్యాగాలకు సిద్ధపడిన వారై ఉండాలి. ఎల్‌బిజి ఎటువంటి సంకోచం లేకుండా క్లిష్ట కాలంలో పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారు. తనకు వారసత్వంగా వచ్చిన నాలుగెకరాల సారవంత మైన మాగాణి భూమిని పార్టీకి విరాళంగా ఇచ్చారు. తొలుత బ్రిటీష్, తరువాత కాంగ్రెస్ పాలకుల హయాంలో తీవ్ర నిర్బంధం కారణంగా దాదాపు ఎనిమిది సంవత్సరాలు అజ్ఞాత .జీవితం, రెండున్నరేళ్ళ జైలు జీవితం గడిపారు. తెలంగాణ సాయుధ పోరాటం (1946-51)లో ఎల్‌బిజి నేరుగా పాల్గొని, ముఖ్యమైన బాధ్యతలు చేపట్టారు. పార్టీలో మితవాద, అతివాద వైఖరులు తలెత్తినప్పుడు వాటికి వ్యతిరేకంగా సైద్ధాంతిక పోరాటం చేశారు.

పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా, పొలిట్ బ్యూరో సభ్యునిగా సుదీర్ఘకాలం బాధ్యతలు నిర్వర్తించారు. 20 ఏళ్లకు పైగా కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారు. కేడర్‌ను గుర్తించడం, వారికి శిక్షణ ఇవ్వడం, తగిన బాధ్యతలు ఇచ్చి అభివద్ధి చేయడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపేవారు. వ్యవసాయ కార్మికుల మధ్య పనిచేయడం పట్ల ఆయనకు అపారమైన ఆసక్తి ఉండేది. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, అధ్యక్షుడి గా పనిచేశారు. తన జీవితపు చివరి దశలో కూడా హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం స్థాపనకు, కార్యకలాపాలకు మార్గనిర్దేశం చేసేందుకు ఎంతో కషి చేశారు. ఎల్‌బిజి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.

యువత రాజకీయాల్లోకి రావాలి..

• దేశ భవిష్యత్తు మార్చాలి • రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతు ట్రయల్ రన్‌లో వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

యువత రాజకీయాల్లోకి రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అవినీతి, అక్రమాలకు చోటులేకుండా దేశ భవిష్యత్తును యువత మార్చగలదని అన్నారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ సందర్భంగా నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతు ట్రయల్‌ను విఆర్‌సి మైదానంలో నగారా మోగించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే నెల 1, 2, 3 తేదీల్లో నెల్లూరు నగరంలో జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభ ప్రాధాన్యతను వివరించారు. సింహపురి అనేక ప్రజా ఉద్యమాలకు పురిటి గెడ్డని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జన్మించిన సింహపురిలో ప్రతిష్టాత్మ కంగా రాష్ట్ర మహా సభ నిర్వహిస్తున్నా మన్నారు. సమాజం గురించి యువత ఆలోచించాలని కోరారు. రాజకీయాల్లో అవినీతి, అక్ర మాలు పెరిగిపోతు న్నాయని, ఇలాంటి సమయంలో యువత రాజకీయాల్లోకి వస్తే పరిస్థితులు మారుతాయన్నారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి వస్తే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.సిపిఎం రాష్ట్ర మహాసభలో యువత, మహిళలు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాలపై మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని, ప్రజోపయోగ ప్రత్యామ్నాయ రాజకీయ విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు. మహాసభ చివరి రోజు నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుంచి జరిగే మహాప్రదర్శన, విఆర్‌సి గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. రెడ్ షర్ట్ వలంటీర్ల కవాతు విఆర్‌సి నుంచి అంబేద్కర్ బొమ్మ, ట్రంక్ రోడ్డు, గాంధీ బొమ్మ మీదుగా సాగు విఆర్‌సి మైదానానికి చేరుకుంది. పురుషులు ఎర్ర చొక్కా, మహిళలు ఎర్ర చీర, నెత్తిన టోపీతో చేసిన కవాతు నగర వాసులను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, కె.అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సాంస్కృతిక ప్రచార జాతా కార్యక్రమాలు

నెల్లూరు రూరల్ ప్రాంతంలోని కొత్తూరులో గీతాలు ఆలపిస్తున్న కళాకారులు

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహిం చిన సాంస్కృతిక ప్రచార జాతా కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. సాంస్కృతిక ప్రచార జాతా ముగింపు రోజు నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రజా నాట్యమండలి కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు, ఉద్యోగ, కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ఉద్యమాల విజయాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళాకారులు గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు పిఎన్‌ఎం జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, వేణు, విజయ్‌కుమార్, గోపి, శంకరయ్య, ఎం.వి.రమణ, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. నగర నియోజకవర్గం, రూరల్ నియోజకవర్గ పరిధిలో ప్రజానాట్యమండలి కళాకారులు నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు స్థానిక సిపిఎం శాఖ సభ్యులు పూర్తి సహకారం అందజేశారు.

పతాక యాత్రలు జయప్రదం చేయండి

• సిపిఎం రాష్ట్రకమిటీ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ సందర్భంగా ప్రజలెదుర్కొంటున్న 5 ప్రధాన సమస్యలపై రాష్ట్రంలోని ఐదుచోట్ల నుంచి ప్రారంభం కానున్న పతాక యాత్రలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్రకమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరులోని సీతారాం ఏచూరి నగర్‌లో మహాసభ జరగనుందని తెలిపారు. 32 మంది ప్రాణత్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా విశాఖపట్నం నుంచి, పోలవరం నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్ పరిహారం కోసం కూనవరం మండలం నుంచి, కడప ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే నిర్మాణం చేయాలని జమ్మలమడుగు నుంచి, సెకితో విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని నంద్యాల నుంచి, రాజధాని అమరావతిని చట్టబద్ధం చేసి కేంద్రప్రభుత్వం నిధులివ్వాలని, ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలు చేయాలని, రాజధాని రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తాడేపల్లి నుంచి పతాక యాత్రలు ప్రారంభమవుతాయని వివరించారు. విశాఖపట్నం నుంచి ఈ నెల 28వ తేది ప్రారంభమై అనకాపల్లి, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు మీదుగా 31వ తేదిన నెల్లూరుకు చేరుకుంటుందని తెలిపారు. కూనవరం మండలం బొజ్జరాయిగూడెంలో జాతా ఈ నెల 29వ తేదీన ప్రారంభమై జంగారెడ్డిగూడెం, ఏలూరు, విజయవాడ మీదుగా 31న చేరుకుంటుందని పేర్కొన్నారు. జమ్మలమడుగు జాతా 30వ తేదీన ప్రారంభమవు తుందని, పులివెందుల, కడప, సిద్దవటం, బద్వేలు మీదుగా 31వ తేదీన చేరుకుంటుందని తెలిపారు. నంద్యాలలో 30వ తేదీన ప్రారంభమై ఆళ్లగడ్డ, ప్రొద్దుటూరు, ఆత్మకూరు, నెల్లూరుకు ఫిబ్రవరి 1వ తేదీన చేరుకుంటుందని పేర్కొన్నారు. తాడేపల్లిలో 30వ తేదీన బయలుదేరి గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు మీదుగా ఫిబ్రవరి 1వ తేదీన చేరుకుంటుందని తెలిపారు. జాతా దారిపొడవునా ప్రజలు పతాక యాత్రలకు స్వాగతం పలకాలని, ఆయా ప్రాంతాల్లో జరిగే సభల్లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

27 నుంచి సామూహిక దీక్షలు

• ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని, కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 27, 28, 29 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ల వద్ద విఒఎల సామూహిక దీక్షలు చేపట్టనున్నట్లు ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) పేర్కొంది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రూపాదేవి, ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిఇఒ వి కరుణకు కూడా వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. మూడు రోజుల దీక్ష నేపథ్యంలో సమస్యలు పరిష్కరించకుంటే నిరవధికకు సిద్ధపడతామని సిఇఒకు తెలిపామన్నారు. కలెక్టరేట్ల వద్ద జరగనున్న సామూహిక దీక్షల్లో పెద్దయెత్తున విఒఎలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోండి

• సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

ప్రజాశక్తి- బత్తలపల్లి (శ్రీ సత్యసాయి జిల్లా)

అనంతపురం నారాయణ కళాశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి చరణ్ కుటుంబాన్ని ప్రభుత్వం, కళాశాల యాజమాన్యం ఆర్థికంగా ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లిలోని మృతుడు చరణ్ తల్లిదండ్రులను ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ.. చరణ్ తండ్రి వెంకటనారాయణ ఆవులు మేపుకుంటూ తన ఇద్దరు కుమారులను చదివిస్తున్నారని తెలిపారు. ఫీజు చెల్లించలేదన్న కారణంతో విద్యార్థి చరణ్‌ను కళాశాల యాజమాన్యం గంటల తరబడి తరగతి బయట నిలబెట్టడంతో యువకుడు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకర మన్నారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ నిమిత్తం వెంకటనారాయణకు రూ.28 లక్షలకు పైగా అప్పులు ఉన్నాయని, ఇప్పుడు కుమారుడు మృతి చెందడంతో ఆ కుటుంబం మరింత వేదనలో కూరుకుపోతోందని తెలిపారు. కళాశాలకు కనీసం రక్షణ ఏర్పాట్లు ఉన్నాయా? అని పరిశీలించకుండా అనుమతి ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థి చరణ్ కుటుంబాన్ని ఆదుకునే విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే రాజకీయపార్టీలు, విద్యార్థి సంఘాలను కలుపుకుని ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓతూరు పరమేష్, శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

చైతన్య, నారాయణపై క్రిమినల్ కేసులు

• ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చైతన్య, నారాయణ విద్యా సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యా సంస్థలు.. ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై తీవ్రమైన వేధింపులకు గురిచేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పరీక్షలు దగ్గరకు వస్తున్న నేపథ్యంలో ఫీజులు చెల్లించాలని విద్యార్థులను చైతన్య, నారాయణ కళాశాలలు వేధింపులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. విజయవాడ చైతన్య గోశాల క్యాంపస్‌లో ఫీజు చెల్లిస్తేనే అనుమతిస్తామని విద్యార్థిపై యాజమాన్యం ఒత్తిడి చేసిందని తెలిపారు. అర్ధరాత్రి అతను తండ్రితోపాటు కళాశాల బయట నిరసన తెలియజేయడంతో అనుమతించారని పేర్కొన్నారు. అనంతపురం నారాయణ కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని నిలబెట్టారని వివరించారు. మనస్తాపానికి గురైన ఆ విద్యార్థి భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడి దోపిడీని అదుపు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు.

ఇంత జరుగుతున్నా విద్యాశాఖ మంత్రి చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు చనిపోతున్నారని ఎన్నికల ముందు పవన్‌కల్యాణ్ మాట్లాడారని, ఇలాంటి అంశాలపై చర్యలు తీసుకుంటామని చెప్పారని గుర్తుచేశారు. ఇంటర్మీడియట్ బోర్డు పూర్తిగా కార్పొరేట్ కళాశాలలకు అమ్ముడుపోయిందని, ఇప్పటి వరకు ఈ సంఘటనలపై కమిషనర్ ఎందుకు మౌనం ప్రదర్శిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం, విద్యాశాఖ వెంటనే జోక్యం చేసుకుని ఈ రెండు ఘటనలకు కారకులైన చైతన్య, నారాయణ కళాశాలల క్యాంపస్‌లను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు బనాయించాలని డిమాండ్ చేశారు.

మరణించిన విద్యార్థికి న్యాయం చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థులపై ఫీజుల విషయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

బిఎస్ఎన్ఎల్ మరో మైలురాయి

• 65వేల టవర్లు 4జిగా అప్‌గ్రేడ్

న్యూఢిల్లీ : చౌక ఛార్జీలతో ప్రయివేటు టెల్కోల ఖాతాదారులను ఆకర్షిస్తున్న ప్రభుత్వ రంగ టెల్కో బిఎస్ఎన్ఎల్ మరో మైలురాయిని సాధించింది. దేశ వ్యాప్తంగా 65,000 టవర్లను 4జి మొబైల్ టవర్స్‌గా ఆధునీకరించింది. దీంతో 2100 ఎంహెచ్‌జడ్, 700 ఎంహెచ్‌జడ్ బాండ్ స్పెక్ట్రమ్‌ల సామర్థ్యాన్ని ఉపయోగించుకోనుంది. తద్వారా తన వినియోగదారులకు ఇంటిలోపల కూడా మెరుగైన నెట్‌వర్క్‌ను అందించనుంది. వాణిజ్యపరంగా ఇది ఆ సంస్థకు మరింత బలాన్ని చేకూర్చనుంది. దేశంలోనే నాలుగో అతిపెద్ద టెలికం ఆపరేటర్‌గా ఉన్న బిఎస్ఎన్ఎల్ ఈ ఏడాది మధ్య నాటికి 5జి వాణిజ్య సర్వీసుల్లోకి ప్రవేశించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతేడాది ఎన్ఎఎస్ విధానంలో ఢిల్లీలో 5జి సర్వీసులను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది.

అధునాతన హెమటాలజీ ఎనలైజర్ ఆవిష్కరణ

• తెలుగు రాష్ట్రాల్లో ఎర్బా ట్రాన్సాసియా గ్రూప్

హైదరాబాద్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అధునాతన హెమటాలజీ ఎనలైజర్‌ను పరిచయం చేసినట్లు ఎర్బా ట్రాన్సాసియా గ్రూప్ తెలిపింది. హైదరాబాద్‌లో జరిగిన క్లినికల్ సింపోజియంలో ఎర్బా హెచ్7100 ఆవిష్కరించినట్లు పేర్కొంది. క్లినికల్ లాబొరేటరీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి హై-ఎండ్ హెమటాలజీ ఎనలైజర్స్ ఆవశ్యకత' అనే అంశంపై ఈ సదస్సు జరిగింది. దీనికి మణిపాల్ హాస్పిటల్ కన్సల్టెంట్ హెమటోపాథాలజిస్ట్ డాక్టర్ స్వాతి పాయ్, పలు హాస్పిటళ్లకు చెందిన సీనియర్ డాక్టర్లు సుశీల కోదండపాణి, పరాగ్ పాటిల్, ఫైక్ అహ్మద్, శ్రీకాంత్ పంకంటి తదితరులు హాజరయ్యారు.

అమూల్ పాల ధరల తగ్గింపు

న్యూఢిల్లీ: గుజరాత్ కేంద్రంగా పని చేస్తోన్న డెయిరీ బ్రాండ్ అమూల్ తన పాల ధరల్ని తగ్గించినట్లు తెలిపింది. అమూల్ గోల్డ్, అమూల్ తాజా, అమూల్ టీ స్పెషల్ పాలపై లీటరుకు రూపాయి చొప్పున తగ్గించినట్లు ఆ సంస్థ మెడ్ జయేన్ మెహతా తెలిపారు. దీంతో లీటర్‌కు అమూల్ గోల్డ్ ధర రూ.65, అమూల్ టీ స్పెషల్ ధర రూ.61, అమూల్ తాజా ధర రూ.53గా ప్రకటించింది.

LAURUS Labs
Chemistry for Better Living

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్

(CIN : L24239AP2005PLC047518)

రిజిష్టర్డు ఆఫీసు:లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీసు 01, ఇ, బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా.
కార్పొరేట్ ఆఫీసు: 2వ అంతస్తు, సెరీన్ చాంబర్స్, రోడ్ నెం.7, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ, ఇండియా.
Tel: +91 40 3980 4333 ; Fax : +91 040 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలవ్యవధి కొరకు లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి సిద్ధం చేయడినవి

(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
		31-Dec-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	31-Dec-24 (ఆడిట్‌చేయనివి)	31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,415.05	1,223.70	1,194.92	3,833.66	3,601.16	5,040.83
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	130.68	22.81	34.62	171.95	129.09	236.36
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	130.68	22.81	34.62	171.95	129.09	236.36
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	92.94	19.95	23.34	125.57	87.25	162.27
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	91.47	19.53	22.29	123.99	82.12	159.40
6	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత) అట్రిబ్యూటెడ్						
	1) కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు	92.30	19.84	23.14	124.65	84.94	160.55
	2) నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్‌లు	0.64	0.11	0.20	0.92	2.31	1.72
7	కాలవ్యవధి అట్రిబ్యూటెడ్ కొరకు పూర్తి సమగ్ర ఆదాయం						
	1) కంపెనీయొక్క ఈక్విటీ వాటాదారులు	90.83	19.42	22.09	123.07	79.81	157.68
	2) నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్‌లు	0.64	0.11	0.20	0.92	2.31	1.72
8	ఈక్విటీ వాటా మూలధనం	107.85	107.83	107.79	107.85	107.79	107.79
9	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యువేషన్ రిజర్వు మినహాయించి) మరియు నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్‌లు						4,003.16
10	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున)						
	1. బేసిక్ : రూ.*	1.71	0.37	0.43	2.31	1.58	2.98
	2. డైల్యూటెడ్: రూ.*	1.71	0.37	0.43	2.31	1.57	2.97

* ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలవ్యవధి కొరకు వార్షికం కానివి.

గమనికలు:

1) 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలపై అదనపు సమాచారం.

(రూ.కోట్లలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
		31-Dec-24 (ఆడిట్‌చేయనివి)	30-Sep-24 (ఆడిట్‌చేయనివి)	31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	31-Dec-24 (ఆడిట్‌చేయనివి)	31-Dec-23 (ఆడిట్‌చేయనివి)	31-Mar-24 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,265.19	1,184.85	1,132.19	3,566.97	3,397.87	4,812.39
2	పన్నుకు ముందు లాభం	76.72	58.09	56.70	173.61	137.16	301.47
3	పన్ను తరువాత లాభం	57.27	42.44	42.64	128.49	102.38	223.70
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	57.55	42.73	41.42	129.34	98.71	222.94

2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం/ తొమ్మిది నెలల కాలానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విదంగా ఉన్నవి. త్రైమాసికం/ తొమ్మిది నెలల కాలానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్ మరియు కంపెనీ వెబ్‌సైట్: www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com నందు అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని క్రింద ఇచ్చిన QR CODE స్కాన్ చేయడం ద్వారా కూడా పొందవచ్చును.

3) ఆడిట్ కమిటీచే సమీక్షించినట్లుగా కంపెనీ యొక్క పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు 24 జనవరి, 2025న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24 జనవరి, 2025

బోర్డు ఆదేశాల మేరకు
లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
డా. సత్యనారాయణ చావ
పూర్తికాలిక డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

సంపాదకీయం

తెంపరితనం

అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చేసిన ప్రసంగం, ప్రకటనలు ప్రపంచానికి పెనుముప్పును కలగజేసేవి కావడంతో తీవ్ర ఆందోళన కలుగుతోంది. వలసదారులను నియంత్రించేందుకు జన్మత్త పౌరసత్వం రద్దు, వీసా వ్యవస్థను కఠినతరం చేయడం, ఇంధన కంపెనీలకు విశృంఖల స్వేచ్ఛ కల్పించడం వంటి ట్రంప్ చర్యలు నేరుగా ఆ దేశంపై ప్రభావం చూపుతాయి. కానీ, విదేశీ వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ చేస్తున్న బెదిరింపులు, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) నుంచి, వాతావరణ మార్పులకు సంబంధించిన పారిస్ ఒప్పందం నుంచి అమెరికా బయటకు వస్తుందన్న ప్రకటనలు ప్రపంచ వ్యాపితంగా తీవ్ర ప్రభావం చూపుతాయి. భవిష్యత్తరాలకు అరిష్టదాయకంగా పరిణమించనున్నాయి. కోవిడ్-19 మహమ్మారిని అదుపు చేయడంలో డబ్ల్యుహెచ్ఓ విఫలమైందనీ, చైనా పట్ల పక్షపాతిగా వ్యవహరించిందని ఆరోపిస్తూ రానున్న 12 నెలల్లో ఆ సంస్థకు చెల్లిస్తున్న మొత్తాలను పూర్తిగా నిలిపివేస్తామన్నారు. డబ్ల్యుహెచ్ఓ నుండి వైదొలగే నిర్ణయం అసలు ఊహించనిది కాకపోయినా తొలిరోజునే అంతటి దుర్మార్గంగా ప్రకటిస్తారని అనుకోలేం. ఆయన అధ్యక్షునిగా ఉన్నపుడు డబ్ల్యుహెచ్ఓ ను 'పూర్తిగా చైనా యాజమాన్యంలోని.. దాని నియంత్రణలోని సంస్థ' వంటి తీవ్ర విమర్శలు చేసిన వ్యక్తి డోనాల్డ్ ట్రంప్. ఆ సంస్థకు నిధుల విడుదల నిలుపుదల చేస్తూ 2020 సంవత్సరంలో ప్రయత్నించినా పదవీకాలం ముగుస్తున్న దశలో అది ఆచరణకు రాలేదు కనుక ప్రపంచ మానవాళికి ఊరట కలిగింది. తాజాగా ట్రంప్ చేసిన ప్రకటన అమలులోకి వస్తే డబ్ల్యుహెచ్ఓ కు సమకూరే నిధుల్లో 18 శాతం మొత్తాలు ఆగిపోతాయి. ఆ సంస్థ ఆరోగ్య కార్యకలాపాలకు ముఖ్యంగా ఎయిడ్స్, టిబి వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు, ప్రమాదకరమైన అంటువ్యాధుల అదుపునకు చేపడుతున్న చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. అంతేగాక ప్రాణ రక్షక ఔషధాలు ప్రపంచవ్యాప్తంగా హెచ్చుతగ్గులు లేకుండా అందరికీ అందుబాటున ఉండేలా చూడడం, విశ్వమంతటా ఆరోగ్య వ్యవస్థలు పటిష్టంగా నిర్వహింపజేయడంలో డబ్ల్యుహెచ్ఓ నిర్వహిస్తున్న పాత్ర బలహీనపడే ప్రమాదం ఏర్పడుతుంది.

పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా ఇలా బయటకు రావడం ఇది రెండోసారి. ప్రమాణ స్వీకార సందర్భంగా ట్రంప్ చేసిన ప్రసంగంలో స్వచ్ఛ ఇంధనం చాలా ఖరీదుతో కూడుకున్నది, పనికిమాలినదని అనడమేగాక శిలాజ ఇంధనాలను తవ్వి తీసి, ఉపయోగించేందుకు రెట్టించిన పట్టుదలతో కృషి చేస్తామని చెప్పడం బాధ్యతారహితం. అంతేగాక ఎనర్జీ ఎమర్జెన్సీని తాను డిక్లేర్ చేస్తానన్నారు. 'ఈ భూ మండలంపై ఏ తయారీరంగ దేశానికి లేనంత చమురు సంపద మనం కలిగి ఉన్నాం. వాటిని మనం ఉపయోగించుకుందాం' అని చెప్పడం తెంపరితనమే! మానవాళికి పెను ముప్పుగా పరిణమిస్తున్న భూగోళం వేడెక్కడం సంబంధిత సంక్షోభాలను ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సమాజం 2015 డిసెంబరులో పారిస్‌లో ఒక ఒప్పందానికి వచ్చినా అనేక తర్జన భర్జనల అనంతరం 2016 సెప్టెంబరులో అమెరికా అందులో చేరింది. ప్రపంచంలో అత్యధిక స్థాయిలో హరిత వాయువులను విడుదలజేసే అతి పెద్ద కాలుష్యకారి అమెరికా. ట్రంప్ మొదటిసారి అధికారంలోకి రాగానే పారిస్ ఒప్పందానికి చెల్లు చీటీ ఇచ్చారు. 2021లో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జో బైడెన్ పారిస్ ఒప్పందంలో అమెరికా తిరిగి చేరేందుకు ఉద్దేశించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తొలి సంతకం చేశారు. ట్రంప్ రెండో సారి శ్వేత సౌధంలోకి అడుగిడిన వెంటనే చేసిన పారిస్ ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం ద్వారా ప్రపంచ ప్రజల ప్రయోజనాల కన్నా కార్పొరేట్ ప్రయోజనాలే తనకు ముఖ్యమని చాటుకున్నారు.

ప్రపంచంలో ప్రతిఒక్కరూ క్షేమంగా ఉంటేనే ఏ ఒక్కరైనా క్షేమంగా ఉండగలరన్న నగ్నసత్యాన్ని కోవిడ్-19 మనందరికీ తెలియజెప్పింది. ఈ కఠోర వాస్తవాన్ని గుర్తెరిగి ట్రంప్ తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని డబ్ల్యుహెచ్ఓ లో అమెరికా ఎప్పటిమాదిరిగా భాగస్వామిగా కొనసాగి యథావిధిగా నిధులు విడుదల చేయాలని ప్రపంచమంతటి నుంచీ ఒత్తిడి తేవాలి. అలాగే పర్యావరణ పరిరక్షణ కూడా ఏ ఒక్క దేశానికి మాత్రమే సంబంధించినది కాదు కనుక ప్యారిస్ ఒప్పందంలో అమెరికా కొనసాగాలనీ ప్రజాభిప్రాయం ద్వారా ట్రంప్‌ను ప్రభావితం చేయాలి. అందుకోసం అన్ని వైపులా కృషి జరగాలి.

మహనీయుల మాట

ప్రతి ఫ్యాక్టరీ ఒక పాఠశాల కావాలి. అక్కడ ఇనుము, అల్యూమినియం, ఇతర వస్తువులను ఉత్పత్తి చేయడంతో పాటు సరికొత్త స్త్రీపురుషులను, సరికొత్త సమాజాన్ని, సోషలిస్టు సమాజాన్ని ఉత్పత్తి చేయాలి.

- హ్యూగో చావెజ్

వ్యాఖ్య

కుబేర వర్గాల గుప్పిట్లో ట్రంప్ పాలన

డోనాల్డ్ ట్రంప్ ప్రారంభోపన్యాసం, అధ్యక్షుడుగా మొదటి రోజున ఆయన జారీ చేసిన అధికార ఉత్తర్వుల పరంపరను బట్టి చూస్తే ఆయన ఏం చేస్తానని చెప్పాడో అదే చేశాడని అర్థమవుతుంది. మరోసారి అమెరికా గొప్ప దేశంగా చేస్తానని చెప్పిన ప్రకారం ట్రంప్ పనామా కాల్వను స్వాధీనం చేసుకుంటామని బెదిరింపుకు దిగాడు. 1977లో పనామా ఒప్పందం ప్రకారం దానిపై అదుపు పనామాకు అప్పగించబడింది. 'గల్ఫ్ ఆఫ్ మెక్సికో'కు 'గల్ఫ్ ఆఫ్ అమెరికా' అని కొత్తగా నామకరణం చేశాడు. ఇటీవలి చరిత్రలో ఏ అమెరికా అధ్యక్షుడూ చేయని విధంగా తమ భూభాగం విస్తరించుకోవడం కోసం మరిన్ని సామ్రాజ్యవాద విస్తరణ చర్యలు చేపడతానని ప్రకటించారు. మెక్సికోతో దక్షిణ సరిహద్దులో ఎమర్జన్సీ ప్రకటించి వలసదార్లు సరిహద్దు దాటి రాకుండా సైన్యాన్ని మొహరించాలని ఆదేశాలిచ్చారు. పుట్టుకతోనే పౌరసత్వ హక్కును రద్దు చేయడంతో సహా మరిన్ని వలస నిరోధక చర్యలు కూడా ప్రకటించారు. ఇవన్నీ కూడా జాతి వ్యతిరేకతను పెంచి పచ్చి మితవాద శక్తులకు ఊతమిచ్చేవే.

> **ట్రంప్ మలి దఫా అధ్యక్ష పీఠం అధిష్టించడంలో కొట్టొచ్చినట్టు కనిపించిన అంశం సాంకేతిక కుబేరుల, మహా సంపన్నుల బహిరంగ మద్దతు. ఇది ప్రమాణ స్వీకారంలో గ్రాఫిక్స్‌తో సహా గోచరమైంది. ప్రపంచ ధనాఢ్యులలోనే ప్రథముడైన ఎలన్ మస్క్ ఇంకా ఇతర మహా సంపన్నులు పాలనా యంత్రాంగంలో నిర్వహించిన పాత్రను బట్టి చూస్తే ఇది మహా కుబేర రాజ్యం (ప్లూటోక్రసీ)గా కనిపిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థను కుదించడం వల్ల సామాజిక భద్రతా సదుపాయాలు, సామాజిక సంక్షేమ వ్యయం దెబ్బతిని పోతాయనే భయాలు అలుముకున్నాయంటే అందుకు స్పష్టమైన ఆధారాలున్నాయి. బడా వ్యాపారవేత్తలకూ కార్పొరేట్ ప్రయోజనాలకు యథేచ్ఛగా అవకాశమిచ్చే పాలనా వ్యవస్థ ఇది.**

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

మరో రకం అధ్యక్ష ఉత్తర్వుల ప్రకారం పారిస్ వాతావరణ పరిరక్షణ ఒప్పందం నుంచి అమెరికా ఉపసంహరించు కుంటుంది. దేశంలో అంతర్గతంగానూ పర్యావరణ పరిరక్షణ చర్యల వ్యవస్థ విచ్ఛిన్నమవుతుంది. చమురు కంపెనీల లాబీ ఎలాంటి నిబంధనలు లేకుండా విచక్షణా రహితంగా వ్యవహరించడానికి ఈ స్వేచ్ఛ పొందబోతున్నది.

స్పష్టమైన సంకేతం

ట్రంప్ మలి దఫా అధ్యక్ష పీఠం అధిష్టించడంలో కొట్టొచ్చినట్టు కనిపించిన అంశం సాంకేతిక కుబేరుల, మహా సంపన్నుల బహిరంగ మద్దతు. ఇది ప్రమాణ స్వీకారంలో గ్రాఫిక్స్‌తో సహా గోచరమైంది. ప్రపంచ ధనాఢ్యులలోనే ప్రథముడైన ఎలన్ మస్క్ ఇంకా ఇతర మహా సంపన్నులు పాలనా యంత్రాంగంలో నిర్వహించిన పాత్రను బట్టి చూస్తే ఇది మహా కుబేర రాజ్యం (ప్లూటోక్రసీ)గా కనిపిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థను కుదించడం వల్ల సామాజిక భద్రతా సదుపాయాలు, సామాజిక సంక్షేమ వ్యయం దెబ్బతిని పోతాయనే భయాలు అలుముకున్నాయంటే అందుకు స్పష్టమైన ఆధారాలున్నాయి. బడా వ్యాపారవేత్తలకూ కార్పొరేట్ ప్రయోజనాలకు యథేచ్ఛగా అవకాశమిచ్చే పాలనా వ్యవస్థ ఇది.

సరికొత్త సామ్రాజ్యవాద పోకడ

అంతర్జాతీయ సంబంధాల విషయంలో ట్రంప్ అధ్యక్ష కాలం బహుళ పక్ష వ్యవహారాలను, వాణిజ్య సుంకాలు వాతావరణ మార్పుల రక్షణ చర్యలను విచ్ఛిన్నం చేయడం జరిగినా మౌలికంగా అమెరికా ప్రయోజనాలను కాపాడుకోవడం మాత్రం కొనసాగుతుంది. బైడెన్ ప్రభుత్వం పరిశేష నయా మితవాద విదేశాంగ విధానాన్ని అమలు చేయడంలో అపఖ్యాతి మూటకట్టుకుంది. గాజాలో ఇజ్రాయిల్ మారణ యుద్ధానికి నిధులు సమకూర్చింది. ఉక్రెయిన్‌కు నిరాటంకంగా సైనిక, ఆర్థిక సాయం అందించడం ద్వారా రష్యా ఉక్రెయిన్ ఘర్షణ పూర్తి స్థాయి యుద్ధంగా మార్చడానికి కారణమైంది. చైనాతో సంఘర్షణను పెంచడానికి, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కూటములు కట్టడానికి బైడెన్ ప్రభుత్వం పాల్పడింది.

ట్రంప్ ప్రభుత్వం పోందికను బట్టి చూస్తే లాటిన్ అమెరికాలో అది మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని అంచనా వేయొచ్చు. క్యూబా, వెనిజులాలలో మరింతగా జోక్యాలు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మోడీ సర్కారు ఆరాటం

అమెరికాకు ఎగుమతయ్యే భారతీయ సరుకులపై సుంకాల విషయంలోనూ ఆంక్షలతో కూడిన వీసాల విషయంలోనూ ట్రంప్ ఎలాంటి చర్యలు తీసుకుంటాడనేది మోడీ ప్రభుత్వం ఆతృతగా ఎదురుచూస్తున్నది. సరైన పత్రాలు లేని వలసదారులను గనక వెనక్కు పంపేయడమనే తన బెదిరింపును ట్రంప్ అమలు చేసేట్టయితే ఇప్పటికే గుర్తించబడిన, కొంత ప్రక్రియ జరిగిన 20 వేల మంది భారతీయులను వెనక్కు పంపేయవచ్చు.

మరింత ముఖ్యమైన విషయమేమంటే మోడీ ప్రభుత్వం ట్రంప్ విశ్వసనీయమైన మంచి మిత్రుడని ఎలాగోలా నిరూపించడానికి తాపత్రయ పడుతున్నది. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ గత కొద్ది వారాల్లో వాషింగ్టన్‌లో రెండు సార్లు మకాం వేశారు. ప్రమాణ స్వీకారానికి హాజరు కావడం కోసం వెళ్లిన ఆయన క్వాడ్ కూటమికి చెందిన ఇతర విదేశాంగ మంత్రులతో పాటు అమెరికా నూతన విదేశాంగ మంత్రిని కలుసుకున్నారు. కానీ ట్రంప్‌తో ఫోటో తీసుకునే అవకాశం మాత్రం ప్రమాణ స్వీకారానికి ముందు జరిగిన విందు సందర్భంలో ముఖేష్, నీతా అంబానీలకే దక్కింది. ఇప్పుడు వాషింగ్టన్‌లో మంత్రుల కన్నా మహా కుబేరులకే ఆధిక్యత వచ్చింది.

మోడీ సర్కారు ట్రంప్ చాంచల్యాలపైన ఆధారపడి అడుగులు తప్పుగా వేయడంగాక మరింత వ్యూహాత్మక స్వాతంత్ర్యం పునరుద్ధరించుకునే విధంగా తీవ్రమైన మందగమనంలో పడిన భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి తగిన విధంగా తన వ్యూహాన్ని పునరుల్లేఖించుకోవాలి.

(జనవరి 22 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సమస్య

కొలువుల కల్పనలో కాలయాపన

రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చి ఏడు నెలల ముగిసింది. కానీ రాష్ట్ర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఇంతవరకు ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం వస్తే నిరుద్యోగ భృతి 3000 ఇస్తాం. మెగా డీఎస్సీ ప్రకటిస్తాం. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తీరా చూస్తే ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత అంటున్నారు. ఇదంత త్వరగా తేలే వ్యవహారం కాదని ప్రభుత్వానికి కూడా తెలుసు. కావాలనే కొలువుల విషయంలో కాలయాపన చేస్తున్నది. ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? ప్రతి సంవత్సరం జనవరిలో విడుదల చేస్తామన్న జాబ్ క్యాలెండర్ ఎందుకు విడుదల చేయలేదు? జనవరి 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 18 శాఖల్లో 2,686 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. వీటిలో 1820 పోస్టులకు గత ప్రభుత్వ హయాంలోనే నోటిఫికేషన్ వెలువడింది. ఇకపోతే మిగిలినవి 866 పోస్టులు. అందులోనూ అత్యధికంగా 814 పోస్టులు ఒక్క అటవీ శాఖ నుండే భర్తీ చేస్తామన్నారు. ఆ ఒక్క శాఖలోనే అన్ని పోస్టులు భర్తీ ఎందుకు చేయదలుచుకున్నారు. మిగిలిన శాఖలో పోస్టుల ఖాళీలు లేవా? దానికి సిద్ధమౌతున్న యువత లేరా? పోనీ దాన్నైనా విడుదల చేశారా అంటే అదీ లేదు. ఈ అరకొర పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే యువతలో పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తుందన్న భయంతో ప్రభుత్వం మరిన్ని ఉద్యోగాలు అదనంగా చేర్చి నూతన క్యాలెండర్ విడుదల చేస్తామని నమ్మబలకుతున్నది.

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబుగారు పెట్టిన ఐదు సంతకాల్లో మొదటిది మెగా డీఎస్సీ. 25 వేల పోస్టులు ఇస్తామని చివరికి 16,340 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇందులో 6,100 పోస్టులు గత ప్రభుత్వం ప్రకటించినవే. ఏది ఏమైనప్పటికీ డీఎస్సీ అభ్యర్థులు అందుకు మళ్ళీ పరీక్షలకు సిద్ధపడ్డారు. కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందుతున్నారు. రాత్రీ పగలు అనకుండా నిద్రాహారాలు మాని చదువుతున్న అభ్యర్థులు ఇప్పుడు విద్యారంగంలో వస్తున్న సంస్కరణలు చూసి లబోదిబోమంటున్నారు. కొత్త ఉద్యోగం కోసం పోటీ పడుతుంటే ఉన్న ఉద్యోగాలు ఊడిపోవడం మరింత ఆందోళన కలిగిస్తున్నది. కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 117 రద్దు చేస్తామని చెబుతున్నప్పటికీ అంతకంటే దారుణమైన సంస్కరణలు చేపడుతున్నది. అంగన్వాడీలను ప్రీ ప్రైమరీకి అనుసంధానం చేస్తూ ఒకటి రెండు తరగతులను అంగన్వాడీలో కలపనుంది. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ప్రైమరీ పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నది. పంచాయతీల్లో మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఏర్పాటు చేయనుంది. 75 కంటే తక్కువ విద్యార్థులున్న 297కు పైగా ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయ, పిఇటి పోస్టులను రద్దు చేస్తున్నది. ఒక్కో సెక్షన్‌లో విద్యార్థుల సంఖ్యను గతం కంటే పెంచనుంది. ప్రభుత్వం తీసుకురానున్న ఈ కొత్త మార్గదర్శకాల మూలంగా 15 వేలకు పైగా పోస్టులు రద్దు కానున్నాయి. మరోవైపు జనాభా ఆధారంగా క్రమబద్ధీకరణ పేరుతో గ్రామ వార్డు సచివాలయాల్లో సిబ్బందిని కుదించే దిశలో ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. ప్రతి సచివాలయంలో ఇప్పటి వరకు 10 నుండి 11 మంది సిబ్బంది ఉన్నారు. ఈ క్రమబద్ధీకరణ మూలంగా ఇప్పటి నుండి 2500 కంటే తక్కువ జనాభా ఉన్న దగ్గర ఆరుగురు, 3,500 వరకు జనాభా ఉన్న దగ్గర ఏడుగురు, 3,500కు పైన జనాభా ఉన్న దగ్గర ఎనిమిది మందికి కుదించనుంది. అలా జరిగితే ఈ శాఖలో దాదాపు 34 వేల పోస్టులు రద్దయ్యే అవకాశం ఉంది. 2.66 లక్షల మంది కాస్తో కూస్తో ఉపాధి పొందుతున్న వాలంటరీ వ్యవస్థకు ఇప్పటికే మంగళం పాడేసింది. ఇలా ఒకవైపు కొత్త ఉద్యోగాలు రాక మరోవైపు ఉన్న ఉద్యోగాలు ఊడిపోవడం వలన, ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచడం వలన ఉద్యోగం వస్తుందన్న యువత ఆశలన్నీ అడియాసల వుతున్నాయి. ఇకనైనా పెరుగుతున్న నిరుద్యోగాన్ని అదుపు చేయడానికి, యువతకు ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వాలు పూనుకోవాలి.

- డి.రాము, ఎస్ఎఫ్ఐ విజయనగరం జిల్లా అధ్యక్షులు, సెల్ : 9705545464

సందర్భం

75 ఏళ్ల భారత రాజ్యాంగం - సవాళ్లు

> **భారత రాజ్యాంగం సంక్షేమ స్థాపనను లక్ష్యంగా ప్రకటించింది. రాజ్యాంగం నాల్గవ భాగంలో ఆదేశిక సూత్రాల ద్వారా సంక్షేమ రాజ్యాన్ని ఏర్పరచాలని ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రజలందరి ఆర్థిక, సామాజిక జీవన ప్రమాణాలను పెంచాలని, సంపద కేంద్రీకరణ కారాదని నిర్దేశించింది. కార్మికులు, మహిళలు మొదలగు వారి శ్రమకు తగిన ఫలితం లభించాలని చెప్పింది. రాజ్యాంగం 21వ నిబంధనలో జీవించే హక్కును సుప్రీం కోర్టు తన తీర్పుల ద్వారా విస్తృతపరిచి ప్రజల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని ఆదేశించింది. కాని 1991లో ఆర్థిక సంస్కరణలు, నయా ఉదారవాద విధానాలు ప్రారంభమైన తరువాత ప్రభుత్వాలు తమ బాధ్యతల నుండి తప్పకుంటూ కార్పొరేట్, ప్రైవేట్ రంగాల ప్రాధాన్యతను పెంచాయి. ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రకటించిన 'వికసిత్ భారత్', రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించిన 'స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047' కార్పొరేట్ విధానాలను పెంచటానికే దోహదపడతాయి. రాజ్యాంగ ఆశయమైన 'సంక్షేమ రాజ్యం' ఆచరణలో పలుచబడిపోయింది.**

75 ఏళ్ల క్రితం అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం కాల పరీక్షకు తట్టుకుని నిలబడింది. దేశంలో విభిన్నమైన విశ్వాసాలను, కులాలను, సంస్కృతులను, భాషలను, అలవాట్లను, భావజాలాలను, ఆహారపు అలవాట్లను ప్రతిబింబించే భిన్నత్వానికి, బహుళత్వానికి భారత రాజ్యాంగం ఆధారమైంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ఆర్థిక, సామాజిక న్యాయం, సమాఖ్య విధానం, లౌకిక విధానం, పౌర స్వేచ్ఛలు మొదలైన వాటికి రాజ్యాంగం కల్పించింది. 'భారత దేశ ప్రజలమైన మేము' అనే పీఠిక లోని మొదటి వాక్యంతో ప్రజల సార్వభౌమాధికారాన్ని తెలిపింది. చరిత్రలో తరతరాలుగా అణచివేతకు గురైన ప్రజలకు రాజ్యాంగ రక్షణలు కల్పించింది. రాజ్యాంగంలో ఒకటవ నిబంధన ద్వారా భారత దేశాన్ని "రాష్ట్రాల యూనియన్‌గా వర్ణించి రాష్ట్రాలకు హక్కులు, అధికారాలను కల్పించింది. అయితే ప్రస్తుతం రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాలపై దాడి జరుగుతున్నది. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం ఆమోదించిన రోజున చెప్పినట్లుగా "రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికి, అమలు చేసేవారు చెడ్డవారైతే అది తప్పకుండా చెడుగా మారుతుంది" అనే వాక్యాలు ప్రస్తుత పరిస్థితులకు వర్తిస్తాయి. 75 ఏళ్ల రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని కాపాడుకోవలసిన అవసరం ఏర్పడింది.

కె.ఎస్. లక్ష్మణరావు

కనుమరుగవుతున్న సంక్షేమ రాజ్య భావన

భారత రాజ్యాంగం సంక్షేమ స్థాపనను లక్ష్యంగా ప్రకటించింది. రాజ్యాంగం నాల్గవ భాగంలో ఆదేశిక సూత్రాల ద్వారా సంక్షేమ రాజ్యాన్ని ఏర్పరచాలని ప్రభుత్వాలను ఆదేశించింది. ప్రజలందరి ఆర్థిక, సామాజిక జీవన ప్రమాణాలను పెంచాలని, సంపద కేంద్రీకరణ కారాదని నిర్దేశించింది. కార్మికులు, మహిళలు మొదలగు వారి శ్రమకు తగిన ఫలితం లభించాలని చెప్పింది. రాజ్యాంగం 21వ నిబంధనలో జీవించే హక్కును సుప్రీం కోర్టు తన తీర్పుల ద్వారా విస్తృతపరిచి ప్రజల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని ఆదేశించింది. కాని 1991లో ఆర్థిక సంస్కరణలు, నయా ఉదారవాద విధానాలు ప్రారంభమైన తరువాత ప్రభుత్వాలు తమ బాధ్యతల నుండి తప్పకుంటూ కార్పొరేట్, ప్రైవేట్ రంగాల ప్రాధాన్యతను పెంచాయి. విద్య, ఆరోగ్యం మొదలైన ప్రధాన రంగాలలో పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ జరిగాయి. కార్పొరేట్ కంపెనీలు ప్రధానంగా లాభ దృష్టితోనే ఉంటూ, ప్రతిదాన్ని మార్కెట్ మాయాజాలంతో ఆస్తులను పెంచుకుంటున్నాయి. గౌతమ్ అదాని, అంబానీ తదితర గుత్త పెట్టుబడిదారుల ఆస్తుల పెరుగుదల ప్రభుత్వాల కార్పొరేట్ విధానాలకు నిదర్శనం.

ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రకటించిన 'వికసిత్ భారత్', రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించిన 'స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047' కార్పొరేట్ విధానాలను పెంచటానికే దోహదపడతాయి. రాజ్యాంగ ఆశయమైన 'సంక్షేమ రాజ్యం' ఆచరణలో పలుచబడిపోయింది.

బలహీన పడుతున్న ప్రజాస్వామ్యం

భారత రాజ్యాంగం దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టింది. లోక్‌సభ, శాసనసభలకు ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతూ, సాధారణ ప్రజలు కూడా పోటీ చేసే అవకాశం కల్పించింది. 1950 నుంచి 1980 వరకు జరిగిన ఎన్నికలలో మేధావులు, రాజకీయ నిబద్ధత కలిగినవారు, వివిధ సంఘాల నాయకులు చట్టసభలకు ఎన్నికై నిజాయితీగా పనిచేశారు. మన రాష్ట్రంలో పుచ్చలపల్లి సుందరయ్య, తరిమెల నాగిరెడ్డి, తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణ, గౌతు లచ్చన్న వంటి నిబద్ధత కలిగిన నాయకులు శాసనసభకు ఎన్నికైనారు. కాని 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తరువాత రాజకీయాలు కార్పొరేటీకరణ చెందాయి. గత మూడు దశాబ్దాలుగా రాజకీయ రంగంలో కార్పొరేట్ రాజకీయవేత్తలు పెత్తనం చేస్తున్నారు. వ్యాపారం-రాజకీయాలు కలిసి ప్రయాణం చేస్తున్నాయి. లోక్‌సభకు పోటీ చేయాలంటే రూ.100 కోట్లు, శాసనసభకు పోటీ చేయాలంటే రూ.30 కోట్లు ఖర్చు చేయాలని కొన్ని రాజకీయ పార్టీలు నిర్దేశిస్తున్నాయి. అటువంటి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నాయి. సాధారణ పౌరులు, సామాజిక కార్యకర్తలు పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. విద్యావంతులు, నీతిమంతులు, ప్రావీణ్యత, అర్హత గలవారు చట్టసభల్లో రోజురోజుకి తగ్గిపోతున్నారు. ప్రవేశపెట్టిన బిల్లులు ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందుతున్నాయి. రాజకీయ పార్టీలు విడుదల చేసే ఎన్నికల ప్రణాళికలకు విలువ లేకుండా పోయింది. ఈ పరిస్థితులలో క్రమక్రమంగా ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం సడలుతున్నది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడటానికి దారితీస్తున్నాయి.

పౌరహక్కుల అణచివేత

రాజ్యాంగం 3వ భాగంలో పౌరులకు 12 నుంచి 35 వరకు గల నిబంధనలు ప్రాథమిక హక్కులు, పౌరహక్కులు కల్పించాయి. వాటికి న్యాయస్థానాల ద్వారా రక్షణ కల్పించింది. 19(1) ఆర్టికల్ ప్రతి పౌరుడికి భావ ప్రకటనా స్వేచ్ఛను కల్పించింది. ప్రజాస్వామ్య వ్యవస్థకు 'భావ ప్రకటనా స్వేచ్ఛ' పునాది అని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రజలు స్వతంత్రంగా పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు కలిగి ఉండటానికి అవకాశం కల్పించింది.

కాని గత దశాబ్ద కాలంలో పౌరహక్కులు, భావప్రకటనా స్వేచ్ఛలు అణచివేతకు గురవుతున్నాయి. భిన్నమైన అభిప్రాయాలు కలిగిన కళాకారులను, సాహితీవేత్తలను, సామాజిక కార్యకర్తలను, విద్యార్థులను రాజద్రోహం ఆరోపణలపైన, 'ఉపా' చట్టం ద్వారా నేర పూరిత కేసులను పెట్టి సంవత్సరాలు తరబడి జైళ్లలో నిర్బంధిస్తున్నారు. కల్బుర్గి, గౌరీ లంకేష్, గోవింద్ పన్సారే, మొదలైనవారు హత్యకు గురయ్యారు. భిన్నాభిప్రాయాలు కలిగిన ప్రసార మాధ్యమాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. న్యూస్ క్లిక్ వ్యవస్థాపకులు ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేసి అనేక నెలలపాటు జైలులో ఉంచారు. ప్రొఫెసర్ సాయి బాబాను చిత్ర హింసలకు గురి చేశారు.

వీటితోపాటు రాజ్యాంగ వ్యవస్థలను నియంత్రణ చేస్తున్నారు. ఎన్నికల కమిషన్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వంటి సంస్థలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ కనుసన్నలలో పనిచేస్తున్నాయి. సిబిఐ, ఇడి వంటి సంస్థలపై పూర్తి రాజకీయ కక్ష సాధింపు కోసం వినియోగిస్తున్నాయి. న్యాయ వ్యవస్థ కూడా ఎన్నో ఒత్తిళ్లతో పనిచేస్తున్నది. కొలీజియం ద్వారా చేస్తున్న నియామకాలలో పారదర్శకత లేదు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులను కూడా ప్రభావితం చేసే ప్రక్రియ కొనసాగుతున్నది. న్యాయ వ్యవస్థ స్వతంత్రత కూడా ప్రశ్నార్థకంగా మారింది.

ఫెడరలిజంపై దాడి

భారత రాజ్యాంగం ఫెడరలిజం ఆధారంగా పనిచేస్తున్నది. కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు స్పష్టంగా ఫెడరలిజం రాజ్యాంగ మౌలిక లక్షణంగా పేర్కొంది. రాజ్యాంగం ఏడవ భాగంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికార విభజన జరిగింది. గత దశాబ్ద కాలంలో భారత ఫెడరల్ విధానాన్ని దెబ్బ తీయటానికి రాష్ట్రాల హక్కులు, అధికారాలపై అనేక దాడులు జరుగుతున్నాయి. ఇటీవల కేంద్రం ప్రతిపాదించిన "జమిలి ఎన్నికలు" బిల్లులు ఫెడరల్ వ్యవస్థపై దాడిలో భాగమే. గతంలో కేంద్రం చేసిన వ్యవసాయ చట్టాలు, జి.ఎస్.టి. చట్టాలు, నూతన జాతీయ విద్యా విధానం-2020 మొదలైనవన్నీ ఫెడరలిజానికి పూర్తి విరుద్ధం. జి.ఎస్.టి. వలన రాష్ట్రాలు దాదాపు రూ. 3 లక్షల కోట్లు నష్టపోయాయి. కేరళ, తమిళనాడు మొదలగు రాష్ట్రాలలో గవర్నర్లు పనిచేస్తున్న తీరు ఫెడరల్ సూత్రాలకు విరుద్ధం. ఇటీవల యు.జి.సి. ముసాయిదాలో వైస్-ఛాన్సలర్ల నియమాల గురించి చేసిన ప్రతిపాదనలు విద్యారంగంపై కేంద్రం ఆధిపత్యం పెంచటానికే. ప్రాంతీయ పార్టీలను తన దారిలోకి తెచ్చుకోటానికే. కేంద్రం అనుసరిస్తున్న విధానాలు సమాఖ్య విధాన స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. భారత రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన విధంగా భారతదేశం ఫెడరల్ రాజ్యంగా కొనసాగాలంటే పౌరసమాజం నుండి కేంద్రంపై ఒత్తిడి తేవాలి.

ప్రమాదంలో లౌకిక విధానం

భిన్న మతాల సమాహారమైన భారతదేశం లౌకిక రాజ్యంగా కొనసాగాలని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. కేశవానంద భారతి, ఎస్.ఆర్. బొమ్మై వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులలో సుప్రీంకోర్టు స్పష్టంగా లౌకిక విధానం రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమని చెప్పింది. ఇటీవల సుప్రీంకోర్టు "లౌకిక, సామ్యవాద" భావనలు రాజ్యాంగ పీఠికలో ఉండటం సరైనదేనని తీర్పులో స్పష్టంగా చెప్పింది.

'లౌకిక విధానం అంటే ప్రజలు మత స్వేచ్ఛ కలిగి ఉండాలి. ప్రభుత్వం తన స్వంత మతాన్ని కలిగి ఉండకూడదు. ప్రభుత్వ విధానాలు ఒక మతపు ఆలోచనలతో ప్రభావితం కారాదు' అని లౌకిక విధానం తెలుపుతున్నది.

కాని గత దశాబ్ద కాలంగా దేశంలో మతతత్వ ధోరణులు విపరీతంగా పెరిగాయి. మైనారిటీలు, దళితులపైన ముఖ్యంగా గోరక్షక దళాల పేరుతో దాడులు జరుగుతున్నాయి. పౌరసత్వ సవరణ చట్టం, జమ్ము కాశ్మీర్‌కు గల 370వ ఆర్టికల్ రద్దు చేయటం, ప్రార్థనా స్థలంలో చేస్తున్న కార్యకలాపాలు మొదలగు వాటి ద్వారా ప్రజల మధ్య మత విభజన చేయటానికి ప్రయత్నాలు జరిగాయి. ఏమి తినాలి, ఏమి కట్టుకోవాలి, ఏమి మాట్లాడాలి, ఏ విధంగా ప్రవర్తించాలి, ఎవరిని ప్రేమించాలి, ఎవరిని వివాహం చేసుకోవాలి, ఎంతమంది పిల్లలను కనాలి లాంటి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అన్నింటిని శాసిస్తూ, బహుళత్వంతో కూడిన మన సంస్కృతిని నాశనం చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ పరిణామాలన్నీ భారతదేశ లౌకిక విధానాన్ని, బహుళత్వాన్ని దెబ్బతీస్తున్నాయి.

75 ఏళ్ల భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని కాపాడుకోవటానికి, సంక్షేమాన్ని, ప్రాథమిక హక్కులు, ఫెడరలిజం, లౌకిక విధానం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, స్వతంత్ర న్యాయ వ్యవస్థలను కాపాడుకోవటానికి ప్రతినపూనవలసిన అవసరమున్నది. ఈ సవాళ్లను అధిగమించి రాజ్యాంగ లక్ష్యాలను సాధించటానికి కృషి జరగాలి.

/ వ్యాసకర్త శాసనమండలి సభ్యులు, సెల్ : 8309965083 /

తగలబడుతున్న పూరిళ్లు

మండవల్లిలో ఘోర అగ్నిప్రమాదం

● 15 ఇళ్లు దగ్ధం ● ఆరుగురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- మండవల్లి (ఏలూరు జిల్లా)

ఏలూరు జిల్లా మండవల్లి మండలం ప్రతిపాదు స్టేజ్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 15 ఇళ్లు కాలి బూడిదయ్యాయి. ఆరుగురు గాయాల పాలయ్యారు. ఇందుకు సంబంధించిన స్థానికుల కథనం ప్రకారం... చేపల చెరువులపై పిట్టలు కొట్టేవారు (నక్కలోళ్లు) 25 ఏళ్లుగా ప్రతిపాదు స్టేజీ వద్ద ప్లాస్టిక్ బరకాలతో పూరిళ్లు ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్నారు. శుక్రవారం రాత్రి ఒక ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీకై ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. ఆ మంటలు వ్యాపించి సుమారు 15 ఇళ్లు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో ఒకే ఇంట్లోని ఆరుగురికి గాయాలపాలయ్యారు. వారిలో ఒక మహిళ, ఒక బాలుడు, నలుగురు పురుషులు ఉన్నారు. ప్రతి ఇంట్లో గ్యాస్ సిలిండర్, బైక్ ఉండడంతో అవి పేలి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీనికితోడు వీరు పిట్టలు కొట్టేందుకు ఉపయోగించే ఫాస్పరస్ ప్రతి ఇంట్లో ఉంది. మంటలకు ఆ ఫాస్పరస్ పేలింది. దీంతో, మంటలను అదుపు చేసేందుకు ఎవరూ ముందుకు వెళ్లలేకపోయారు. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించినా రాలేదని స్థానికులు చెబుతున్నారు. క్షతగాత్రులను స్థానికులు కైకలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. డిఎస్‌పి శ్రావణ్‌కుమార్, కైకలూరు టౌన్, రూరల్ సిఐలు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు.

ఖరీఫ్ రైతులకు నిరాశ

- వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు కాని ధరలు
- తేమ శాతం నెపంతో ధాన్యం రైతులకు దక్కని మద్దతు
- దిగుమతులతో శనగ, కంది సాగుకు దెబ్బ
- వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యయనంలో వెల్లడి

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో 2024 ఖరీఫ్ సీజన్‌లో పలు ప్రధాన పంటల విస్తీర్ణం మేరకు సాగు జరగలేదని వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. అయితే, నూతన సాంకేతిక పద్ధతుల వల్ల ఉత్పత్తిలో గణనీయమైన తగ్గుదల రాలేదని, కానీ, ధరల విషయంలో రైతులు కొంత అసంతృప్తితో ఉన్నారని వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు నిర్వహించిన అంతర్గత అధ్యయనంలో తేలింది. గత ఖరీఫ్ పంట కాలానికి సంబంధించిన ప్రధాన పంటలు ప్రస్తుతం కోత పూర్తై మార్కెట్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. నానాటికీ పెరిగిపోతున్న సాగు వ్యయం వల్ల ప్రస్తుత పంటల ధరలు రైతులకు నిరాశ కలిగిస్తున్నాయి. ప్రధానంగా వరి కోతలకు యంత్రాలను వినియోగించడం వల్ల గింజలో తేమ శాతం అధికంగా ఉందనే పేరుతో దళారులు మార్కెట్ ధర కంటే తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. అయినా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీంతో, రైతులు అయినకాడికి అమ్ముకోవాల్సి వస్తోంది. ముఖ్యంగా వాణిజ్య పంటలైన పత్తి, మిరపకు మార్కెట్ బెంచ్‌మార్కు ధరల కంటే తక్కువగా రైతులకు దక్కాయని అధ్యయనంలో తేలింది. ఉత్పత్తులు ఆశాజనకంగా ఉన్నా అధిక వర్షాల వల్ల పంట నాణ్యత దెబ్బతినడం గుర్తించారు. గిడ్డంగుల్లో ఇప్పటికే నిల్వలు ఉండడం వల్ల ధరలు పడిపోతున్నాయని నిర్ధారించారు. మిర్చికి కనీస మద్దతు ధరలు లేకపోవడం, అంతర్జాతీయ మార్కెట్లో ఆధారపడి ఉండడం వల్ల ఈ ఏడాది మిర్చి రైతుల ఆదాయం తగ్గుతుందని అంచనా వేశారు. కంది, పెసర విస్తీర్ణం పెరిగింది. శనగ, మినుముల విస్తీర్ణం తగ్గింది. గత నవంబరులో వచ్చిన ఫెంగల్ తుఫాను వల్ల వరి, అపరాల కోతలకు ఆటకం ఏర్పడి ఉత్పత్తులు దెబ్బతిన్నాయి. అయితే, ఈ వర్షాలు శనగ పంటకు సానుకూలంగా మారి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. ఆస్ట్రేలియా నుండి పెరుగుతున్న శనగ దిగుమతులు, మయన్మార్ నుండి కందుల దిగుమతి వల్ల రాష్ట్రంలో ఈ పంటలను సాగు చేసిన రైతులకు నష్టాలు మిగిల్చాయి. క్వింటాలుకు సగటున రూ.3 వేల వరకు నష్టం వాటిల్లింది. కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి వరకు దిగుమతులకు అవకాశం కల్పించడం వల్ల పప్పు ధాన్యాల ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ విశ్వవిద్యాలయం అంచనా వేసిందని లాంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ సైంటిస్ట్ వై.రాధ తెలిపారు.

రాష్ట్రంలో పసుపు ధరలు కూడా పరోక్ష విపణిలో పెరుగుతున్నప్పటికీ, భారీగా ఉన్న నిల్వల కారణంగా ప్రత్యక్ష విపణిలో కొనుగోళ్లు మందంగా సాగుతున్నాయి. వేరుశనగ విషయంలో మద్దతు ధరకు దీటుగా మార్కెట్ ధర కదులుతుండడం వల్ల ఈ సంవత్సరం రాష్ట్రంలో వేరుశనగ విస్తీర్ణం పెరిగినప్పటికీ రైతుకు కొంతమేర ఆశాజనకంగానే ఉందని అంచనా వేశారు. ఆలస్యంగా అయినా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మద్దతు ధరకు రైతుల నుండి పత్తిని కొనుగోలు చేయడంతో ఆ సీజన్‌లో రైతులకు కొంత ఊరట లభించిందని ఆమె తెలిపారు. అంతర్జాతీయంగా పౌల్ట్రీ పరిశ్రమ, ఇథనాల్ ఉత్పత్తి కోసం మొక్కజొన్నకు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ఆ పంట ధరలు ఆశాజనకంగా ఉన్నాయని నిర్ధారణకు వచ్చారు.

గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరించిన మంత్రి ఆనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కార్యాలయంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. కురబ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్పతో కలిసి శుక్రవారం ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. 2014-19 హయాంలో సిసిరోడ్లు నిర్మించామని, అందుకు సంబంధించిన బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని ఇప్పించి ఆదుకోవాలని తిరుపతి జిల్లా ముదిమూరు గ్రామానికి చెందిన బి మునిశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు పలు అంశాలపై పలువురు ఫిర్యాదు చేశారు.

పరిటాల రవీంద్రకు పలువురి నివాళి

మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతి కార్యక్రమం టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఆయన విగ్రహానికి మంత్రి ఆనం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద ప్రజల కోసం తుదిశ్వాస వరకూ పరిటాల పోరాడారని ఈ సందర్భంగా ఆనం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ నన్నపనేని రాజకుమారి, సీనియర్ నాయకులు ఎవి రమణ, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రామ్‌ప్రసాద్, మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల ఛాంబర్ల ఆధునీకరణకు రూ.2.13 కోట్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వెలగపూడి సచివాలయంలో మంత్రులు కార్యాలయాల ఆధునీకరణకు రూ.2.13 కోట్లు విడుదల చేశారు. ఈ మేరకు సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి మీనా శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రుల ఛాంబర్లను ఆధునీకరించారు. మొత్తం 55 పనులను తాత్కాలిక పద్ధతిలో ఆధునీకరించారు. వీటికి అప్పట్లోనే అంచనాలు రూపొందించినా నిధులు విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం సిఆర్‌డిఎ కమిషనర్ ప్రతిపాదనల మేరకు నిధుల విడుదలకు సాధారణ పరిపాలనశాఖ ఉత్తర్వులిచ్చింది.

అప్పులన్నీ వడ్డీలకే

- ప్రతి నెలా రూ.2500 కోట్లు వ్యయం
- గతేడాదికన్నా పెరిగిన భారం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన వడ్డీలు కూడా తలకు మించిన భారంగా మారిపోతున్నాయి. అవసరాల కోసం చేస్తున్న అప్పులు పాత రుణాల వడ్డీలను చెల్లించేందుకే సరిపోతున్నాయి. తాజాగా గణాంకాలు పరిశీలిస్తే గతేడాది కన్నా కూడా ఎక్కువగా వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఏకంగా 23 వేల కోట్లకుపైగా వడ్డీలకు చెల్లించారు. అంటే సగటున నెలకు 2,500 కోట్ల వరకు వడ్డీలకే ఖర్చు చేయాల్సి వస్తోంది. అత్యధికంగా నవంబర్ నెలలో రూ. 2,992 కోట్లు ఇలా చెల్లింపులు జరిగాయి. ఈ ఏడాది డిసెంబర్ వరకు రూ. 73,875 కోట్ల వరకు వివిధ రూపాల్లో రుణాలుగా సేకరించారు. అంతకు ముందు తీసుకున్న రుణాలపై ఇప్పుడు భారీగానే వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది 20 వేల కోట్లకుపైగా వడ్డీలకు చెల్లింపులు చేయగా, ఇప్పుడు మరో మూడు వేల కోట్లకుపైగా అదనంగా చెల్లించాల్సి రావడం గమనార్హం. ఏప్రిల్‌లో 2,664 కోట్లు వడ్డీలకు చెల్లించగా, డిసెంబర్‌లో 2,573 కోట్లు చెల్లించాల్సి వచ్చింది. ఈ ఏడాది ఇప్పటివరకు ప్రతి నెలా సగటున ఎనిమిది వేల కోట్ల వరకు రుణాలుగా సమీకరించారు. ఇందులో కొంత మేరకు వివిధ పథకాలకు నేరుగా తీసుకున్న రుణాలు కూడా ఉన్నాయి. ఇవి పోగా ఇతర అవసరాలకు తీసుకున్న రుణాలు సగటున నెలకు ఆరు నుంచి ఎనిమిది వేల కోట్ల వరకు ఉంటాయి. ఇవన్నీ దాదాపుగా రిజర్వ్‌బ్యాంకు నిర్వహించే సెక్యూరిటీల వేలం ద్వారా తీసుకున్నవే. ఇప్పుడు ఈ రుణాల నుంచే పాత రుణాలకు చెల్లించాల్సిన వడ్డీని భరించాల్సి వస్తోందని ఆర్థికశాఖ చెబుతోంది.

ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు తీసుకున్న రుణం, చెల్లించిన వడ్డీలు (రూ. కోట్లలో)

నెల	ఈ ఏడాది రుణం	వడ్డీ	గతేడాది రుణం	వడ్డీ
ఏప్రిల్	11,497	2,664	23,548	2,207
మే	15,708	2,573	1,744	2,137
జూన్	4.878	2,359	14,200	2,032
జూలై	10.969	2,702	6,318	2,249
ఆగస్టు	9.935	2,449	7,746	2,193
సెప్టెంబర్	4.165	2,581	2,010	2,458
అక్టోబర్	1.383	2,363	4,142	2,478
నవంబర్	7.055	2,992	5,952	2,498
డిసెంబర్	8.285	2,573	4,056	2,329
మొత్తం	**73,875**	**23,257**	**69,716**	**20,581**

ఐఒఎ గైడ్‌లైన్స్ అనుసరించాల్సిందే : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

ఉత్తరాఖండ్‌లో జరగనున్న 38వ జాతీయ క్రీడలకు రాష్ట్రం నుంచి క్రీడాకారులను పంపేప్పుడు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ) ఇచ్చిన గైడ్‌లైన్స్ మేరకు వ్యవహరించాలని శాప్, ఎపి ఆర్చరీ, అథ్లెటిక్, జూడో, ఖోఖో, కబడ్డీ సంఘాలను హైకోర్టు ఆదేశించింది. రాష్ట్రం నుంచి క్రీడాకారులను జాతీయ క్రీడలకు పంపే అధికార పరిధి ఎపి ఒలింపిక్ అసోసియేషన్‌కు ఉందని చెప్పింది. జాతీయ క్రీడలకు క్రీడాకారులను పంపే బాధ్యతలను ఎపి ఒలింపిక్ అసోసియేషన్ చేయడమే ఉత్తమమని పేర్కొంది. ఎపి ఒలింపిక్ సంఘం అధ్యక్షులు పురుషోత్తం.. హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో జస్టిస్ కె మన్మథరావు తీర్పు చెప్పారు.

ఇది ఉద్యోగుల సర్వీసు వివాద కేసు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

దేవాదాయశాఖ అదనపు కమిషనర్ రామచంద్రమోహన్‌పై విజిలెన్స్ విచారణ పూర్తయ్యే వరకు ఆయనను ఆ శాఖలో విధులు నిర్వర్తించకుండా ఆదేశాలివ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆ శాఖకు ఇన్‌ఛార్జి కమిషనర్‌గా రామచంద్రమోహన్‌ను నియమిస్తూ వెలువడిన జిఓను సవాలు చేస్తూ మచిలీపట్నానికి చెందిన వివి రమణమూర్తి పిటిషన్ వేశారు. దీనిని శుక్రవారం జస్టిస్ కె మన్మథరావు విచారణ జరిపారు. ఇది ఉద్యోగుల సర్వీసు వివాద కేసని, దీన్ని సర్వీసు వివాదాల కేసులను విచారించే న్యాయమూర్తి ముందుంచేలా చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రీకి ఉత్తర్వులు జారీ చేశారు.

'చెత్త' విద్యుత్‌పై టెక్నికల్ కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల బిడ్లు ఖరారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ కమిటీని ఏర్పాటుచేసింది. ఇందుకు సంబంధించిన జిఒ 9ని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ శుక్రవారం విడుదల చేశారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజినీర్ (సిఇ), మున్సిపల్ కార్పొరేషన్ సిఇ లేదా సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఇ), డిస్కం సిఇ లేదా ఎస్ఇ, ఎపి పవర్ పర్చేజ్ కో-ఆర్డినేషన్ సిజిఎం, నెడ్‌క్యాప్ జనరల్ మేనేజర్‌తో కలిపి కమిటీ ఉంటుంది.

రాష్ట్రానికి 2,450 మెడికల్ సీట్లు నష్టం

● మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల రాష్ట్రానికి రెండేళ్లలో 2,450 మెడికల్ సీట్లు నష్టం జరుగుతోందని వైద్యారోగ్యశాఖ మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది ఏడు మెడికల్ కళాశాలలు వద్దని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందన్నారు. ఇప్పటికే 700 మెడికల్ సీట్లు కోల్పోయిన రాష్ట్రం వేల సంఖ్యలో సీట్లను కోల్పోతుందని పేర్కొన్నారు. కొత్త మెడికల్ కళాశాలలు పిపిపి విధానంలో ప్రైవేటీకరిస్తున్నారని అన్నారు. ఇప్పుడు సేఫ్ క్లోజ్ పేరుతో వైద్య కళాశాలలకు తాళాలు వేశారని, చంద్రబాబు హామీలకు తాను గ్యారెంటీ అని చెప్పిన పవన్‌కల్యాణ్ దీనికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వ అసమర్ధ విధానాలపై ఆయన స్పందించాలని కోరారు. క్లోజ్ చేసిన మెడికల్ కళాశాలలను త్వరలోనే సందర్శిస్తామని, అన్ని వాస్తవాలూ ప్రజలకు వివరిస్తామని తెలిపారు.

మానవ హక్కుల కమిషన్ కార్యాలయ లీజు పొడిగింపు

● చదరపు అడుగుకు రూ.29.50 పైసలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయ లీజును మరో రెండేళ్లు పొడిగించారు. కర్నూలులోని బళ్లారి చౌరస్తా దగ్గర్లోని డిమార్టు పక్కన ఉన్న కమిషన్ కార్యాలయాన్ని అదే భవనంలో కొనసాగించాలని నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేసుకునే వరకూ అద్దెను కొనసాగించాలని, కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న భవనం 19,291 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. దీనికి అడుగుకు రూ.29.50 పైసలు చెల్లిస్తున్నారు. అంటే నెలకు రూ.5,69,084 అద్దె కట్టాల్సి వస్తుంది. రెండేళ్లపాటు ఇదే పద్ధతి అమల్లో ఉంటుందని, పెంపుదల ఉండదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

49,218 మందికి రూ.326 కోట్ల సబ్సిడీతో రుణాలు

● మౌలానా ముస్తాక్ అహ్మద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన వ్యక్తి సిఎం చంద్రబాబు అని రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ఛైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. విజయవాడలోని అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మైనార్టీలకు రూ.326 కోట్ల సబ్సిడీ రుణాలను నాలుగు స్లాబ్‌లలో 49,218 మంది లబ్ధిదారులకు అందిస్తామన్నారు. మీడియా సమావేశంలో రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ విసి, ఎమ్‌డికె యాకుబ్ బాషా, జనరల్ మేనేజరు షణ్ముఖరావు పాల్గొన్నారు.

వైసిపి నేత గౌతం రెడ్డికి ముందస్తు బెయిల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వైసిపి నేత గౌతం రెడ్డికి ఊరట లభించింది. ఆయనకు ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు ఇచ్చింది. హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఫైబర్ మాజీ చైర్మన్, వైసిపి గౌతమ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం విచారించింది. గౌతమ్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలని, దర్యాప్తు అధికారి ఎప్పుడు పిలిస్తే అప్పుడు హాజరు కావాలని సూచించింది. ఆధారాలు చెరిపి వేయడం, సాక్షులను బెదిరించడం వంటివి చేయరాదని తెలిపింది. ఇతర షరతులు అన్ని దర్యాప్తు అధికారి నిర్ణయిస్తారని ఆదేశాల్లో పేర్కొంది. ఈ పిటిషన్ విచారణలో పిటిషనర్ గౌతం రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థదవే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపించారు.

'టాక్సిక్'లో నయనతార

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ ప్రాజెక్టులో నయనతార భాగమైనట్లు బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'ప్రస్తుతం నేను యశ్ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నా. దీనిలో నయనతార కూడా భాగమయ్యారు. ఇంతకు మించి వివరాలను నేను ఇప్పుడే వెల్లడించకూడదు. త్వరలోనే గీతూ మోహన్ దాస్ ఓ ప్రకటన చేస్తారు. అప్పటి వరకు వేచిచూడండి' అని అక్షయ్ అన్నారు. నయనతార ఏ పాత్రలో కనిపించనున్నారనే దానిపై స్పష్టత లేదు. ఈ చిత్రం ప్రకటించిన తర్వాత ఇప్పటి వరకు నటీనటుల గురించి వెల్లడించలేదు. అక్షయ్ ఒబెరాయ్ భాగమైనట్లు తెలుపుతూ ఇటీవల ఓ పోస్టర్ విడుదల చేశారు. యశ్ నటిస్తున్న 19వ చిత్రమిది. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్..' అన్నది ఉప శీర్షిక. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.

'కాంచన-4'లో హీరోయిన్లు ఫైనల్

హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతోన్న 'కాంచన' ఫ్రాంఛైజీలో 'కాంచన-4' చిత్రం ప్రారంభమైంది. రాఘవా లారెన్స్ నటిస్తూ, దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇదివరకే వార్తలు వచ్చాయి. తాజాగా బాలీవుడ్ హీరోయిన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని నిర్మాత మనీశ్ షా తెలిపారు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో విడుదలకానుంది.

OFFICE OF THE COMMISSIONER, AYUSH DEPARTMENT
GOLLAPUDI, VIJAYAWADA, A.P. -521225
E-PROCUREMENT TENDER NOTICE

Rc. No. HMF06-2672331-BUDGET
11 Nature of work: Supply of stationery to the Department & RDDs All the relevant documents shall be available for downloading at e-procurement market place in the official website www.apeprocurment.gov.in Contact details: Additional Director (Unani) & Deputy Director (Admin) (FAC), AYUSH Department, A.P., Vijayawada. Phone: 7680005670.2) Estimated cost of the work: Rs.57,00,000/- (Rupess Fifty Seven Lakh Only). 3) Date & time of Downloading of tender document from the website: From 25-01-2025 at 10:00 AM To 03-02-2025 at 04:00 PM. 4) Tender Submission closing Date & Time: 04-02-2025 at 05:00 PM. Other details, Tender Forms with Terms and Conditions, description and specification etc. are available in the Tender Document therein for ready reference.

Sd/- Dr. Manjula D. Hosmani, I.R.S, Commissioner
DIPRNo.3488PP/CL/ADVT/1/1/2021-22

IndusInd Bank నం.25, స్టీపెల్ రీచ్, ఎ-బ్లాక్, 3వ అంతస్తు, క్యాతెడ్రల్ రోడ్, గోపాలపురం, చెన్నై-600 086.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) తో చదువబడే అనుబంధం-4 ప్రకారం)
(లోన్ ఖాతా నం. AVW00138N & AVW00273N & AVW00171N)

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్, యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నం.54 ఆఫ్ 2002)(సార్ఫసీ యాక్ట్) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **31.05.2024** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత **మెసర్స్ శ్రీ కనకదుర్గ గ్యాస్ స్టవ్ సర్వీసింగ్ సెంటర్, ప్రతినిధియైన దీని యజమాని: శ్రీ బొమ్మారెడ్డి సీతారామిరెడ్డి (రుణగ్రహీత), శ్రీ బొమ్మిదిరెడ్డి సీతారామిరెడ్డి (సహ-రుణగ్రహీత), బొమ్మారెడ్డి ధనలక్ష్మి (సహ-రుణగ్రహీత), బొమ్మారెడ్డి కిషోర్ రెడ్డి (సహ-రుణగ్రహీత)** అనువారిని సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **రూ.48,52,152.69 పై.లు** (రూపాయలు నలభై ఎనిమిది లక్షల యాభై రెండు వేల నూటా యాభై రెండు మరియు అరవై తొమ్మిది పైసలు మాత్రమే) లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా 30 ఏప్రిల్ 2024 నాటికి చెల్లించాల్సినవి ఇప్పటికీ బకాయి ఉంది.

రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు సదరు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **తేది: 23 జనవరి 2025న స్వాధీనంచేసుకున్నారు.**

ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, మెసర్స్ ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్‌కు **30 ఏప్రిల్ 2024 నాటికి మీచేత చెల్లించాల్సిన ఇప్పటికీ బకాయిగల మొత్తాలు రూ.48,52,152.69 పై.లు** (రూపాయలు నలభై ఎనిమిది లక్షల యాభై రెండు వేల నూటా యాభై రెండు మరియు అరవై తొమ్మిది పైసలు మాత్రమే) లను మరియు దానిపై తదుపరి వడ్డీతోసహా చెల్లించుటకులోబడి ఉంటుంది.

స్థిరాస్తి వివరణ

కృష్ణా జిల్లా, విజయవాడ సబ్-రిజిస్ట్రీ, విజయవాడ, రామకృష్ణాపురం, రామరాజు రుషి, ముత్యాలంపాడు యొక్క ఆర్.ఎస్.నం.45/3, మున్సిపల్ వార్డు నం.17, కొత్త అసెస్మెంట్ నం. 149435, పాత అసెస్మెంట్ నం.301701/7సి, డోర్ నం.42-4-61/1సి దల భవనముతో 155.5చ.గ.లు (129.599మీ.లు) విస్తీర్ణపు సైటు, ల్యాండ్, భవనముతోపాటు ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: 5'-0" వెడల్పు ఉమ్మడి బాట, దక్షిణం: ఉప్పలపాటి వేంకటేశ్వర రాజు ఆస్తి, తూర్పు: గనుగుపాటి వెంకట సుబ్బారావు ఆస్తి, పడమర: 20'-0"వెడల్పు రోడ్డు.
పై నాలుగు సరిహద్దులు, ఫిక్షర్స్, ఎలక్ట్రికల్ ఫిటింగ్స్, సర్వీస్ సెక్యూరిటీ డిపాజిట్ మొ॥వాటితోసహా గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, ఆర్.సి.సి రూఫ్డ్ భవనముతో సైటు 155-55చ.గ.లు లేదా 129.599చ.మీ.ల విస్తీర్ణం.

తేది: 23.01.2025
ప్రదేశం: కృష్ణా
సం/- అధీకృత అధికారి, ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ తరపున

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr & 1st Floor, D.No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 530020

O.A.No. 1050/2019

Union Bank, SME Branch (Present Chandramouli Nagar), Guntur.
Vs
M/s Sarada Devi Cotton Enterprises, Rep. by its Proprietor Munama Lakshmi Narayana and another
To,
D1: M/s Sarada Devi Cotton Enterprises, rep by its Proprietor Munama Lakshmi Narayana, Flat No.302, 2nd Floor, Swathi Sai Classic, 1st Line, GUNTUR.
D2: Nakka Vidya Sagar Reddy S/o Pothi Reddy, 26-45-16/75, 2nd Line, Santosh Nagar, Near NGO Colony, GUNTUR.

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

WHEREAS O.A. 1050/2019 was listed before Hon'ble Presiding Officer/Registrar on dt.28-01-2025
WHEREAS the Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 1,61,79,045,60ps./-** (application along with copies of documents etc., annexed).
In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is crated and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof. furnished to the applicant and to appear before **Presiding Officer/Registrar** on **dt.28-01-2025 at 10.30 A.M.** failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this 29th day of November, 2024.

Signature of the Officer Authorised to issue summon

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank **శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ న్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	1. మహీధర హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, శివరామకృష్ణ రెడ్డి యర్కరెడ్డి మరియు లక్ష్మి యర్కరెడ్డి/ డో.నం.1-41 ఆర్.ఎస్.నం.429/పి నున్న పంచాయతీ విజయవాడ రూరల్ కృష్ణ-521212/ 068005002064	అంశం 1 : ఆర్ఎస్ నం.429, నున్న గ్రామం, విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా, ఇంటి ఆస్తి బేరింగ్ డో.నం.1-10, ఏరియా 134.75 చ.గ.లు. ఉత్తరం : వై.సోమరెడ్డి ప్లాట్ సైట్, దక్షిణం : బి.వెంకట్ రెడ్డి సైట్, తూర్పు : పంచాయతీ బజారు, పడమర : బి.వెంకట్ రెడ్డి సైట్. అంశం 2 : కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, న్ను గ్రామంలో ఉన్న ఆర్ఎస్ నం.429/పి లో ఇంటి ఆస్తి (దక్షిణ భాగం) కొలత 37 చ.గ.లు., ఉత్తరం : యజమానుల సైట్, దక్షిణం : యజమానుల సైట్, తూర్పు : పంచాయతీ బజారు, పడమర : బి.వెంకట్ రెడ్డి సైట్. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 22 జనవరి, 2025	October 09, 2024 Rs. 25,37,257.90/-	హైదరాబాద్ మరియు విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 24 జనవరి, 2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత సెక్రటరీ, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

IndusInd Bank నం.25, స్టీపెల్ రీచ్, ఎ-బ్లాక్, 3వ అంతస్తు, క్యాతెడ్రల్ రోడ్, గోపాలపురం, చెన్నై-600 086.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) తో చదువబడే అనుబంధం-4 ప్రకారం)
(లోన్ ఖాతా నం.700000010350)

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్, యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నం.54 ఆఫ్ 2002)(సార్ఫసీ యాక్ట్) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **31.05.2024** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత **మెసర్స్ దేదీప్రియ పేయింట్స్ (రుణగ్రహీత), శ్రీ తన్నేరు మంగారావు (సహ-రుణగ్రహీత), శ్రీమతి తన్నేరు సత్య బోగేశ్వరి (సహ-రుణగ్రహీత)** అనువారిని సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **రూ.58,88,008.69 పై.లు** (రూపాయలు యాభై ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఎనిమిది మరియు అరవై తొమ్మిది మాత్రమే) లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. **లోన్ అకౌంట్ నం. AVW0029IN** ముగించినప్పటి నుండి **లోన్ ఖాతా నం.700000010350**కు సంబంధించి **రూ.53,67,966.74 పై.ల** బకాయి మొత్తాలు, మీరు బకాయిగా ఉన్నందున సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా 21 మార్చి 2024 నాటికి [illegible]

స్థిరాస్తి వివరణ

[illegible]

తేది: 23.01.2025
ప్రదేశం: కృష్ణా
సం/- అధీకృత అధికారి, ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ తరపున

SBFC **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం:- యూనిట్ నం.103, ఒకటవ అంతస్తు, సి & బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, చాకల గ్రామం, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (తూర్పు), ముంబాయి-400059.

స్వాధీనతా నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, - 2002 యొక్క రూల్ 8(2) ప్రకారం

ఏదైతే దిగువసంతకందారు అయిన **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ [illegible]

క్ర. సం.	రుణగ్రహీత(లు) పేరు / డిమాండ్ నోటీసు తేది / లోన్ ఖాతా సంఖ్య	తనఖా ఆస్తి వివరణ	డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)
1	1. [illegible] డిమాండ్ నోటీసు తేది: 18.10.2024 లోన్ ఖాతా నం.: 402106000256346-C (PR01259924) & 402106000275146 (PR01296561)	[illegible] స్వాధీనతా తేది : 20 జనవరి, 2025	18 అక్టోబర్, 2024 నాటికి రూ.22,89,217/- [illegible]

[illegible]

ప్రదేశం : కృష్ణా
తేది : 25.01.2025
సం/- అధీకృత అధికారి, ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

చిన్నారి

మీ కోసం

పూరి నూనె పీల్చకుండా కరకరలాడాలంటే, పిండి కలిపేటప్పుడు కాస్త పంచదార వేసి కలుపుకోవాలి.

జీవన సౌరభం

అదృష్టంపై ఆశ సోమరిని చేస్తుంది. శ్రమ కష్టంపై ఉన్న నమ్మకం గొప్పవాడిని చేస్తుంది.

ఉడుము పట్టు

చల్లపేట గ్రామానికి చెందిన రవి నిరుపేద కుటుంబానికి చెందినవాడు. చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలని కలలు కనేవాడు. అందుకు తగిన ఆర్థిక స్థోమత లేకపోయినప్పటికీ పట్టు వదలకుండా రాత్రి పగలు కష్టపడి చదివాడు. అన్ని పరీక్షల్లో ప్రథముడిగా నిలిచాడు. డాక్టర్ చదువుకు ఎంపిక అయ్యాడు. గ్రామస్తుల ఆర్థిక సహకారంతో కొన్ని సంవత్సరాల తర్వాత డాక్టర్‌గా స్వగ్రామంలోకి అడుగుపెట్టాడు. గ్రామస్తులు రవిని వేనోళ్ళ పొగిడారు. కొడుకు పట్టుదలకు తల్లిదండ్రులు పొంగిపోయారు. 'నీది ఉడుం పట్టురా' అన్నారు గ్రామ సర్పంచ్.

అక్కడే ఉన్న సర్పంచ్ మనవడికి ఆ పదం ఏంటో అర్థం కాలేదు. ఇంటికి వెళ్లాక 'తాతయ్య, నువ్వు ఇందాక ఉడుం పట్టు' అన్నావు. 'అంటే ఏంటి?" అని అడిగాడు. 'ఉడుం పట్టుకుంటే తొందరగా వదలదు. ఎవరైనా ఏదైనా పట్టుదలతో సాధించినప్పుడు వాడే జాతీయం ఇది. నున్నటి చదునైన ప్రదేశాల్లో కూడా ఉడుము సులభంగా పరుగెత్తడమే కాకుండా గట్టిగా పట్టుకుని ఉండగలదు. గాజులాంటి నున్నటి తలాలపై కూడా నిట్టనిలువుగా పరుగెత్తగలదు. పైకప్పులను గట్టిగా పట్టుకుని స్థిరంగా ఉండగలదు. వాటి పాదాల కింద ఉండే ప్రత్యేకమైన మెత్తలే ఇందుకు కారణం. వీటిపై లక్షలాది వెంట్రుకలు, వేలాది బొడిపెలు ఉంటాయి. అవి అతుక్కోవడం వల్ల ఉడుము గట్టి పట్టును కలిగి ఉంటుంది. ఇలా దాని నాలుగు పాదాల వల్ల కలిగే బలం వల్ల దాదాపు 140 కిలోల బరువును కూడా లాగుతూ నిలువుగా ఎగబాకగలదు. అందుకే పూర్వం రాజభటులూ, సైనికులు ఉడుముల నడుములకు తాళ్లను కట్టి వాటిని పట్టుకుని కోట గోడలను ఎక్కేవారు. శివాజీ సైనిక అధికారి తానాజీ ఘోర్పాడ్ యశ్వంత్ అనే ఉడుము సహాయంతో సింహగఢ్ కోటని ఒక్క రాత్రి లో స్వాధీనం చేసుకున్నాడు.

'ఉడుము పట్టు' వ్యవహారికంగా మారడానికి ఇదే కారణం. గట్టి పట్టుదల గల వారి గురించి చెప్పే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతున్నారు' అని వివరించారు సర్పంచ్.

– కాశీ విశ్వనాథం పట్ట్రాయుడు,
94945 24445.

నేను గీసిన బొమ్మ



- ఎం.జశ్వంత్ ప్రతాప్ కుమార్,
8వ తరగతి, ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాజమండ్రి.



దారి చూపండి

పిల్లలూ, బయట ఉన్న కుందేలు లోపల ఉన్న క్యారెట్‌ను చేరుకోవాలి. దారి చూపించరూ?

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

నలుగురికీ తెలిసేలా నాలుగు తరాలు

ఆ ఇంట్లో 108 ఏళ్ల బామ్మ దగ్గర నుంచి 17 ఏళ్ల మనవరాలి వరకు ప్రతి తరం, తమకంటూ ఓ ప్రత్యేకత చాటుకుంటున్నారు. హర్యానాకి చెందిన ఈ మహిళలు ఏం సాధించారో చూద్దాం. హర్యానా చర్ఖి దాద్రి జిల్లా ఝొఝు కలన్ గ్రామంలో రాంబాయి (108) ఉంటోంది. ఓ కుక్కి మంచంలో పళ్లు ఊడిపోయి, మాటలు తడబడుతున్న ఆమె పేరు మీద అంతర్జాతీయ రికార్డులు ఉన్నాయంటే ఆశ్చర్యపోతాం. వంద సంవత్సరాలు దాటిన తరువాతే ఆమె పరుగు పోటీల్లో పాల్గొంది. అలా 104 ఏళ్లప్పుడు రాంబాయి ఇంటికి పతకాలు క్యూకట్టాయి. 'ఉడాన్‌పారీ' (ఎగిరే నక్షత్రం)గా పేరొందిన ఆమె ఏకంగా 200కి పైగా పతకాలు సాధించింది.

క్రీడా విజయాల్లో హర్యానాది ప్రత్యేక స్థానం. అయితే అందులో రాంబాయి కుటుంబం మరింత ప్రత్యేకం. ఆమె కూతురు, మనవరాలు, ముని మనవరాళ్లు సాధికారతలో విశేషంగా చెప్పుకునేలా చేస్తున్నారు. ఆ ఇంటిగోడలన్నీ సర్టిఫికెట్లు, పతకాలతో నిండిపోయాయంటే అతిశయోక్తి కాదు. మునిమనవరాలు జీనత్ గహ్లావాట్ (22) ప్రస్తుతం పైలట్ శిక్షణ తీసుకుంటోంది. మరో ముని మనుమరాలు జాస్మిన్ (17) క్రీడల్లో రాణిస్తోంది.

కుటుంబానికి వెన్నెముకగా..

కుటుంబంలో ఇంతమంది ప్రగతిపథంలో నడవడం వెనుక జీనత్ తల్లి షర్మిలా సంగ్వాన్ (42) కృషి చెప్పుకోదగింది. ఆమె డిటిసి బస్సు డ్రైవరుగా విధులు నిర్వహిస్తోంది. జీనత్‌కి ఐదేళ్లప్పుడు ఓ యాక్సిడెంట్లో షర్మిల భర్త చనిపోయాడు. అప్పుడు ఆమె గర్భంలో జాస్మిన్ ఉంది. ఈ పరిస్థితి ఆ తల్లికి ఎంతో కష్టం. అంత కష్టాన్నీ దిగమింగింది. బ్యాంకు ఉద్యోగిగా భర్త మరణిస్తే, అక్కడే ఏదో పనికి కుదిరింది. 'సింహాలు వెళ్లగానే, నక్కలు చేరతాయి' వంటి అవమానకర మాటలు భరించింది. అయితే తన పరిస్థితి తన పిల్లలకు రాకూడదని, 22 గంటలు పనిచేయడం ప్రారంభించింది. ఉద్యోగాన్ని వదిలి, స్టీరింగ్ పట్టుకుంది. జీవితాన్ని 'పరుగు'లు పెట్టించింది. మొదట చిన్నచిన్న వాహనాలు నడిపి కుటుంబాన్ని పోషించింది.

అమ్మ ఇచ్చిన ధైర్యమే..

'మొట్టమొదటిసారి స్కూటర్ నడిపేందుకు షోరూమ్‌కి వెళ్లాను. స్కూటరు కొన్నాను. దాన్ని ఇంటికి ఎలా తీసుకురావాలో తెలియలేదు. 'ఏంటి మేడమ్, డ్రైవింగ్ రాకుండా, ఈ బండిని ఇంటికి ఎలా తీసుకువెళ్తారు?' అని హేళనగా మాట్లాడారు. 'ముందు మీరు తీసుకురండి. ఆ తరువాత నేను దాన్ని చూసుకుంటాను' అని చాలా గట్టిగా చెప్పాను' అంటూ గత అనుభవాన్ని షర్మిల గుర్తు చేసుకుంది. ఆ ఆత్మవిశ్వాసంతోనే పెద్ద కూతురు జీనత్, చిన్న కూతురు జాస్మిన్‌కి ఏ లోటూ లేకుండా

> **ఒకే కుటుంబానికి చెందిన నాలుగు తరాల అమ్మలూ, పిల్లలూ ఒక చోట చేరినా, ఒక ఫొటో దిగినా అదొక అందం. ఒక పరంపరకు ఆ దృశ్యమొక నిదర్శనం. నాలుగు తరాలకు చెందటమే కాదు; ఆ నలుగురూ సమాజంలోని నలుగురికీ తెలిసేలా రాణించటం చాలా గొప్ప విషయం. తపన, పట్టుదల ఉంటే ఏదైనా సాధించి, ప్రత్యేకంగా నిలవొచ్చు అని చెప్పటానికి గట్టి సాక్ష్యం!**

పెంచింది. అందుకే కూతురు జీనత్, తల్లి షర్మిల గురించి ఎప్పుడూ చాలా గొప్పగా చెబుతుంది. 'మా అమ్మే నాకు స్ఫూర్తి' అని గర్వంగా అంటుంది. శిక్షణ సమయంలో కోచ్ తన ధైర్యసాహసాలు చూసి, 'సివంగి' అని పిలిచేవారని, ఇదంతా అమ్మ ఇచ్చిన ధైర్యమే' అని నవ్వుతూ అంటుంది జీనత్.

ఘనత అంతా షర్మిలకే చెందాలి..

షర్మిల తల్లి సంత్ర (64), సాధారణ గృహిణి. తన పేరు మీద రికార్డులు మొదలవ్వడం 2021 నుంచి ప్రారంభమైంది. పరుగు పందెంలో పతకాలు సాధించడం సంత్రాకి అంత తేలికగా సాధ్యం కాలేదు. 'ఈ వయసులో ఇవన్నీ ఎందుకు? ఇంట్లో కూర్చోక' అని సూటిపోటి మాటలు ఎదురయ్యాయి. తనని, తన ఇంటి గురించి చాలా అవమానకరంగా మాట్లాడారు. ఒకసారి రాంబాయి పోటీలకు వెళుతుంటే.. 'నువ్వు ఇల్లు కదిలావంటే నా శవాన్ని చూస్తావు' అని బంధువుల నుంచి బెదిరింపులు కూడా వచ్చాయి. అయినా షర్మిల వెనుకంజ వేయలేదు. తల్లిని, అమ్మమ్మని దగ్గరుండీ మరీ పోటీలకు తీసుకెళ్లేది. ఎప్పుడైతే వరుసగా రాంబాయి, సంత్రా, పతకాలు సాధించడం మొదలైందో సమాజంలో వాళ్లని చూసే చూపు మారిపోయింది. మీడియాలో ప్రముఖంగా వస్తున్న వీరు 'మా ఊరి వాళ్లే, మా వాళ్లే' అని చెప్పుకునేంతంగా పరిస్థితులు మారాయి.

చిన్న ట్రిప్ అని చెప్పి..

చిన్న స్కూటరు నడపడమే రాని షర్మిల, కేవలం 24 గంటల వ్యవధిలో ట్రోలా ట్రక్కులో 878 కిలోమీటర్ల దూరాన్ని అధిగమించగల స్థాయికి చేరుకుంది. బెస్ట్ డిటిసి డ్రైవరుగా అవార్డు అందుకునేలా ఎదిగిన తీరు శ్లాఘనీయం. కుటుంబ భారాన్ని మోస్తూనే, తన కుటుంబాన్ని చరిత్రలో నిలిచిపోయేలా చేసిన ఆమె గుండెధైర్యం మెచ్చుకోదగ్గది. జీనత్‌ని పైలట్‌గా చూడాలని షర్మిల ఎంతో ఆశపడింది. అందుకే ఖర్చుకు వెనుకాడకుండా శిక్షణ ఇప్పిస్తోంది. అమ్మని, అమ్మమ్మని కాంపిటీషన్స్‌కి తీసుకెళ్లడం, తీసుకురావడం కూడా షర్మిలే చూసుకునేది. 'పోటీల గురించి మా వాళ్లకి ముందుగా చెప్పేదాన్ని కాదు. చిన్న ట్రిప్ ఉంది. వెళ్దాం.' అని మాత్రం అనేదాన్ని. అలా 'అల్వార్, పశ్చిమ బెంగాల్, నేపాల్, కేరళ, బెంగుళూరు ఎక్కడికైనా వెళ్లేవాళ్లం' 2023 సెప్టెంబరులో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు తొలిసారి అమ్మమ్మ రాంబాయిని విమానంలో మలేసియా తీసుకెళ్లింది కూడా.

అప్పుడు రాంబాయి నాలుగు బంగారు పతకాలు సాధిస్తే, సంత్ర రెండు వెండి పతకాలు తన ఖాతాలో వేసుకుంది.

ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో రాంబాయి, కుటుంబ భారంతో సంత్ర క్రీడలకు దూరంగా ఉన్నారు. అయినా జీనత్, జాస్మిన్ సాధిస్తున్న ఘనత వారి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తోంది. తను ఎక్కిన విమానాన్నే త్వరలో జీనత్ నడపబోతుందని తెలిసిన రాంబాయి సంతోషంతో ఉబ్బితబ్బిబ్బవుతోంది.

షర్మిల త్యాగం, తెగువ, ఆ కుటుంబానికి ఇన్ని విజయాలు తీసుకొస్తోంది. కూతుర్లిద్దరూ స్థిరపడ్డాక, ఆడపిల్లల కోసం అథ్లెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించాలని షర్మిల ఆశపడుతోంది. శక్తివంతమైన ఆ అమ్మ కల నెరవారాలని కోరుకుందాం.

మూడేళ్లలో అమరావతి పూర్తి

- పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి నిర్మాణ పనులను మూడు సంవత్సరాల్లో పూర్తి చేయనున్నట్లు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. రాజధాని పరిధిలోని నేలపాడు పరిధిలోని జిఎడి టవర్లు, హైకోర్టు రాఫ్ట్ ఫౌండేషన్ల వద్ద నిలువ ఉన్న నీటిని కొద్దిరోజులుగా తోడేస్తున్న సంగతి తెలిసిందే. మంత్రి శుక్రవారం ఆ ప్రాంతాల్లో పర్యటించి వాటిని పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ అమరావతి నిర్మాణం కోసం రూ.38,571 కోట్ల విలువైన 40 పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఫిబ్రవరి రెండోవారం నుండి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఎదురైన న్యాయపరమైన సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళతామని వివరించారు. గవర్నమెంటు కాంప్లెక్స్ పరిధిలో నిర్మించే అసెంబ్లీ, అడ్మినిస్ట్రేటివ్ టవర్లు, హైకోర్టు భవనాలను ఐకానిక్‌గా నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు. కోటీ నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సచివాలయ, హెచ్‌ఓడి అధికారులందరూ ఒకేచోట ఉండేలా మొత్తం ఐదు టవర్లను డిజైన్ చేశామని చెప్పారు. జిఓడి టవర్ 48 అంతస్తులతో 17,03,433 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని తెలిపారు. టవర్-1,2ను 40 అంతస్తులతో 28.41 లక్షల చదరపు అడుగులు, టవర్-3,4ను 40 అంతస్తులతో 23,42,956 అడుగులతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. హైకోర్టు ఎనిమిది అంతస్తులతో 20.32 లక్షల చదరపు అడుగులు, అసెంబ్లీ 11.22 లక్షల చదరపు అడుగు విస్తీర్ణంతో 250 మీటర్ల ఎత్తులో వ్యూపాయింట్ వచ్చేలా డిజైన్ చేసినట్లు తెలిపారు. అసెంబ్లీ లేని రోజుల్లో పర్యాటక ప్రాంతంగా ఉండేలా దీని రూపకల్పన చేశామని అన్నారు. ఈ డిజైన్ల ప్రక్రియ పూర్తయిందని, నిర్మాణ పనులనూ ప్రారంభించామని చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులకు సంబంధించిన 4,053 అపార్టుమెంట్ల నిర్మాణాన్ని 1.24 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో గతంలోనే ప్రారంభించామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత కక్షపూరితంగా వాటి పనులను నిలిపేసిందని, అనేక న్యాయపరమైన సమస్యలూ సృష్టించిందని అన్నారు. వాటన్నిటినీ పరిష్కరించుకుని పనులు చేపడుతున్నట్లు తెలిపారు.. రైతులకు గత ప్రభుత్వం బకాయిపెట్టిన రెండు విడతల కౌలు నిధులనూ చెల్లించామని చెప్పారు. చంద్రబాబు, లోకేష్ దావోస్ పర్యటన మంచి ఫలితాలిచ్చిందని అన్నారు..

అమరావతి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నారాయణ

పంటలు పాడుచేయొద్దు

తమ పంటలు పాడుచేయొద్దని రాజధాని ప్రాంతానికి చెందిన పలువురు రైతులు మంత్రి నారాయణకు విన్నవించారు. గతంలో ఆర్థికంగా నష్టపోయిన తాము ఖాళీగా ఉన్న భూముల్లో చిన్నచిన్న పంటలు వేసుకున్నామని తెలిపారు. అవన్నీ వాణిజ్య పంటలు కాదని, పశువుల మేత కోసమూ వేశామని తెలిపారు. వీటిని సిఆర్‌డిఎ అధికారులు తొలగిస్తున్నామని చెప్పారు. పనులు ప్రారంభం అయితే వాటిని తొలగించవచ్చని, ఆలోపు అవి చేతికివస్తాయని, అప్పటి వరకూ తొలగించొద్దని తెలిపారు. ఈపంట పూర్తయిన తరువాత తాము పంట వేయబోమని, అనుమతించాలని కోరారు. దీనికి మంత్రి అధికారులతో మాట్లాడతానని హామీనిచ్చారు.

చెపాక్‌లోనూ రాణించాల్సిందే

- నేడు ఇంగ్లండ్‌తో రెండో టి20
- రాత్రి 7.00గం॥ల నుంచి

చెన్నై: ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టి20లో ఘన విజయం సాధించిన టీమిండియా.. రెండో టి20కి సిద్ధమైంది. చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో పరుగుల వరద పారడం ఖాయం. చెపాక్ స్టేడియంలో 2018లో టీమిండియా 182పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఓటమిపాలైంది. ఇక కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన తొలి టి20లో భారత్ ఆల్‌రౌండ్ ప్రదర్శనను కనబర్చింది. వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టారు. దీంతో ఇంగ్లండ్ జట్టు 132పరుగులకే పరిమితమైంది. ఆ తర్వాత అభిషేక్ శర్మ ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగడంతో టీమిండియా ఆ లక్ష్యాన్ని 13ఓవర్లలోనే ఛేదించింది. ఇక రెండో టి20కి ఒకరోజు ముందే ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించింది. తొలి టి20లో ఆడిన జట్టులో ఒక మార్పుతో చెన్నై బరిలో దిగనున్నట్లు తెలిపింది. కాగా కోల్‌కతాలో ధారాళంగా పరుగులు ఇచ్చుకున్న పేస్ బౌలర్ గస్ అట్కిన్సన్‌పై వేటు వేసిన ఇంగ్లండ్ టీమ్ మేనేజ్‌మెంట్.. అతడి స్థానాన్ని నాలుగు అంతర్జాతీయ టి20లు ఆడిన పేసర్ కార్సేతో భర్తీ చేసింది.

ఈడెన్ గార్డెన్‌లో జరిగిన తొలి టి20లో ఇంగ్లండ్ కెప్టెన్, ఓపెనర్ జోస్ బట్లర్ అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. 44 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 68 పరుగులతో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, మిగతా వాళ్ల నుంచి అతడికి సహకారం అందలేదు. బౌలింగ్‌లో అట్కిన్సన్ మాత్రం కేవలం రెండు ఓవర్లలోనే ఏకంగా 38 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ నేపథ్యంలోనే అతడిపై వేటు వేసిన యాజమాన్యం.. 29 ఏళ్ల రైటార్మ్ ఫాస్ట్ బౌలర్ బ్రైడన్ కార్సేకు తుదిజట్టులో చోటు కల్పించింది.

జట్లు(అంచనా)..

ఇండియా: సూర్యకుమార్(కెప్టెన్), సంజు(వికెట్ కీపర్), అభిషేక్, తిలక్ వర్మ, నితీశ్ రెడ్డి, హార్దిక్ పాండ్యా, అక్షర్, సుందర్, వరుణ్, బిష్ణోయ్, అర్ష్‌దీప్.

ఇంగ్లండ్: బట్లర్(కెప్టెన్), డకెట్, సాల్ట్(వికెట్ కీపర్), బ్రూక్, లివింగ్‌స్టోన్, బెథెల్, ఓవర్టన్, బ్రైడన్ కార్సే, ఆర్చర్, రషీద్, వుడ్.

ఫైనల్‌కు సిన్నర్, జ్వెరేవ్

గాయంతో వైదొలిగిన జకోవిచ్ • ఆస్ట్రేలియన్ ఓపెన్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లోకి టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జన్నిక్ సిన్నర్‌తోపాటు, 2వ సీడ్, జర్మనీకి చెందిన జ్వెరేవ్ ప్రవేశించాడు. శుక్రవారం జరిగిన తొలి సెమీస్‌లో జ్వెరేవ్ 7-6(7-5)తో తొలిసెట్‌ను చేజిక్కించుకన్న తర్వాత 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత నొవాక్ జకోవిచ్ మ్యాచ్ మధ్యలో వైదొలిగాడు. ఇక డిఫెండింగ్ ఛాంపియన్, టాప్‌సీడ్ సిన్నర్ 7-6(7-2), 6-2, 6-2తో అమెరికాకు చెందిన 21వ సీడ్, బెన్ షెల్టన్‌ను వరుససెట్లలో ఓడించాడు. ఆదివారం జరిగే ఫైనల్లో సిన్నర్ టైటిల్‌కై జ్వెరేవ్‌తో తలపడనున్నాడు. 23ఏళ్ల టాప్‌సీడ్ సిన్నర్ ఫైనల్‌కు చేరడం ద్వారా 1992-93లో జిమ్ కొరియర్(అమెరికా) తర్వాత వరుసగా రెండోసారి టైటిల్ పోరుకు అర్హత సాధించిన ఇటలీ ఆటగాడిగా నిలిచాడు. రాడ్ లేవర్ ఎరీనాలో జరిగిన రెండో సెమీస్‌లో ఎడమచేతి వాటం ఆటగాడు షెల్టన్‌తో జరిగిన ఐదు పోటీల్లో సిన్నర్ వరుసగా నాల్గో మ్యాచ్‌లో విజయం సాధించినట్లయ్యింది. తొలి సెట్ టైబ్రేక్‌కు దారితీయగా.. టాప్‌సీడ్ సిన్నర్ 4-0పాయింట్ల ఆధిక్యతను సంపాదించి ప్రత్యర్థిని కోలుకోనివ్వకుండా చేశాడు. రెండు, మూడు సెట్‌లలో సిన్నర్ జోరుముందు షెల్టన్ నిలువలేకపోయాడు. ఇక తొలి సెమీస్‌లో జ్వెరేవ్ 10సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత జకోవిచ్‌ను తొలిసెట్ ముగిసిన తర్వాత విజేతగా నిలిచాడు. తొడ కండరాలు పట్టేడయంతో జకోవిచ్ తొలి సెట్ తర్వాత మ్యాచ్‌నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు.

నేడు మహిళల సింగిల్స్ ఫైనల్

మహిళల సింగిల్స్ ఫైనల్ టాప్‌సీడ్, అర్యానా సబలెంకా(బెలారస్), మాడిసన్ కీస్(అమెరికా)ల మధ్య జరగనుంది. 29ఏళ్ల కీస్ ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఫైనల్‌కు చేరడం ఇదే తొలిసారి. ఇక సబెలెంక 2023, 2024లో ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా నిలువగా వరుసగా మూడోసారి ఈ టైటిల్‌ను చేజిక్కించుకొని హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్ మ్యాచ్ మ. 2.00గం॥ల జరగనుంది.

ఆంధ్ర 303ఆలౌట్

- పాండేచేరితో రంజీట్రోఫీ

పాండిచ్చేరి: పాండిచ్చేరితో జరుగుతున్న రంజీట్రోఫీ రెండో లీగ్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 303పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్ 7వికెట్ల నష్టానికి 245 పరుగులతో రెండోరోజు ఆటను కొనసాగించిన ఆంధ్రను శశికాంత్ ఆదుకున్నాడు. సెంచరీకి ఒక్క పరుగు దూరంలో ఉండగా.. లలిత్ మోహన్(4) ఔటయ్యాడు. దీంతో శశికాంత్ 99 పరుగులతో అజేయంగా నిలిచాడు. పాండిచ్చేరి బౌలర్లు అంకిత్ శర్మకు నాలుగు, అభిన్ మాథ్యూకు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన పాండిచ్చేరి జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 5వికెట్ల నష్టానికి 209పరుగులు చేసింది. మోహిత్ కాలే(60), అరుణ్ కార్తీక్(54నాటౌట్) అర్ధసెంచరీలతో రాణించారు. క్రీజ్‌లో అరుణ్‌కి తోడు అమన్(37) ఉన్నారు. పృథ్వీరాజ్‌కు నాలుగు, శశికాంత్‌కు ఒక వికెట్ దక్కాయి.

హైదరాబాద్ భారీస్కోర్...

హిమాచల్ ప్రదేశ్‌తో జరుగుతున్న మరో మ్యాచ్‌లో హైదరాబాద్ ఓపెనర్ అన్మయ్ అగర్వాల్(177) డబుల్ సెంచరీకి దగ్గర్లో ఔటయ్యాడు. 11వ నెంబర్ బ్యాటర్ నిశాంత్ (71)తో కలిసి 114పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. హైదరాబాద్ జట్టు 399పరుగుల వద్ద 8వ వికెట్‌ను కోల్పోయినా.. చివరి 2వికెట్లకు 166పరుగులు జతచేయడం విశేషం. హిమాచల్ బౌలర్లు ఆకాశ్‌కు నాలుగు, ముకుల్‌కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన హిమాచల్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 33పరుగులు చేసింది.

కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం

- డివైఎఫ్‌ఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డివైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, వై రాము, జి రామన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందని గుర్తుచేశారు. 2023లో నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షల్లో 95,208 మంది అర్హత సాధించారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కోర్టు కేసుల ఫలితంగా రెండేళ్ల నుంచి వాయిదా వేసిన ప్రభుత్వం ఇప్పుడు భౌతిక పరీక్షలకు వయసు లేదని అభ్యర్థులను తిరస్కరిం చడం అన్యాయమని అన్నారు. అభ్యర్థులకు సకాలంలో భౌతిక పరీక్షలు నిర్వహించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి తిరిగి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టులను రెగ్యులర్‌గా భర్తీ చేయనందుకు ప్రభుత్వం సిగ్గుపడాలని పేర్కొన్నా రు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన ప్రతి ఒక్కరికీ అనుమతించాలని, లేదంటే తమ సంఘం ఆధ్వర్యాన పెద్దయెత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. భౌతిక పరీక్షలో పాల్గొని ముగ్గురు అభ్యర్థులు మరణించారని, వారి కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

జిసిసి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

ప్రజాశక్తి - విశాఖపట్నం

జిసిసి 24 రకాల అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. వంద కోట్లు కేటాయించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఉక్కునగరంలో శుక్రవారం సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ.. అటవీ ఉత్పత్తులపై గిరిజన కో - ఆపరేటివ్ సొసైటీ (జిసిసి) ప్రకటించిన గిట్టుబాటు ధరలు ఆమోదయోగ్యంగా లేవన్నారు. గిరిజనులకు న్యాయం చేసేలా ధరలు ఉండాలని కోరారు. పిక్క చింతపండు కిలోకు రూ.50, కొండ చీపురు మొదటి రకానికి రూ.60, రెండో రకానికి రూ.50 గిట్టుబాటు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు ఎస్.ధర్మాన్న పడాల్, ఎఎస్‌ఆర్ రంపచోడవరం జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్, శ్రీకాకుళం జిల్లా నాయకులు ఎన్.అప్పన్న పాల్గొన్నారు.

ఓటు హక్కు.. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం

- ఎంకె మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అని, 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సాధారణ పరిపాలనాశాఖ (పొలిటికల్) ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. ఈ నెల 25న దేశ వ్యాప్తంగా ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, ఆ రోజు సచివాలయానికి సెలవు కావడంతో ఓటర్ల ప్రతిజ్ఞ దినోత్సవం కార్యక్రమం శుక్రవారం సచివాలయంలోని మొదటి బ్లాక్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సాధారణ పరిపాలనాశాఖ డిఎస్ (జనరల్) కాశీకుమార్, సచివాలయ ముఖ్య భద్రతాధికారి మల్లికార్జున, సచివాలయ సాధారణ పరిపాలనాశాఖకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

త్వరలోనే మహారాష్ట్రకు మూడో డిప్యూటీ సిఎం

- సంజయ్ రౌత్

ముంబయి: మహారాష్ట్రలోని బిజెపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై శివసేన (యూటిబి) నేత, రాజ్యసభ ఎంపి సంజయ్ రౌత్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. త్వరలోనే మహారాష్ట్రకు మూడో డిప్యూటీ సిఎం వస్తారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండేకు పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదన్నారు. షిండే గ్రూపు నుంచే కొత్త అభ్యర్థి ఉంటారని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎంపి ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే, ఈ సందర్భంగా శివసేన రెండుగా విడిపోవడంపై కూడా సంజయ్ రౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇడి, సిబిఐలకు భయపడి వారు పారిపోయారన్నారు. శివసేన (యూటిబి) మాత్రం అన్నింటికీ తట్టుకుని బలంగా నిలబడుతోందన్నారు.

మధురలో యమునా నీళ్లు తాగే ధైర్యం ఉందా..?

- ఆదిత్యనాథ్‌కు అఖిలేశ్ ప్రశ్న

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని మధురలో యమునా నది జలాల్లో ఒక్క చుక్క అయినా తాగే ధైర్యముందా అని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను సమాజ్‌వాది పార్టీ అధ్యక్షులు అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. ఢిల్లీ ఎన్నికల ప్రచార సందర్భంగా అక్కడ యమునా నదిని మురుగు కాలువగా మార్చారని ఆప్ ప్రభుత్వంపై యోగి విమర్శలు గుప్పించిన సంగతి తెలిసేందే. దీనిపై అఖిలేశ్ స్పందిస్తూ.. ముందు సొంత రాష్ట్రంలోని పరిస్థితులను యోగి సరిచూసుకోవాలన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇతరులను సవాలు చేసే ముందు యూపీలో పరిస్థితి ఎలా ఉందో చూసుకోవాలని ఆయన హితవు పలికారు.

బిజెపి నుంచి సిఎం ఆఫర్ వచ్చింది!

- మనీష్ సిసోడియా సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేళ బిజెపిపై ఆప్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న సమయంలో బిజెపి తనకు ముఖ్యమంత్రి పదవిని ఆఫర్ చేసిందని చెప్పారు. అయితే, తాను బిజెపి ఆఫర్‌ను నిరాకరించినందుకే ఎక్కువ రోజులు జైలు ఉన్నట్టు తెలిపారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సంచలనంగా మారాయి. 'ఆప్‌పై బిజెపి చేసిన కుట్రలు ఎవరికీ తెలియవు. ఇతర పార్టీల నుంచి నాయకులను కొనుగోలు చేయడమే బిజెపి వారి విధానం. బిజెపి వ్యతిరేకించే ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేసుకుంటారు. వాళ్ల మాట వినకపోతే తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తారు. ప్రజా సంక్షేమం, స్కూల్స్, ఆసుపత్రులు, ప్రజల అవసరాలతో కాషాయ పార్టీ నేతలకు అవసరం లేదు. కేవలం అధికారం కోసమే బిజెపి ఆరాటపడుతుంది. లిక్కర్ స్కామ్ కేసులో నన్ను అన్యాయంగా జైలులో పెట్టారు' అని సిసోడియా తెలిపారు.
'నేను జైలులో ఉన్న సమయంలో బిజెపి నాకు సిఎం పదవి ఆఫర్ చేసింది. బిజెపిలో చేరితే, ఆప్ ఎమ్మెల్యేలను విడగొట్టి, ముఖ్యమంత్రి పదవి ఇస్తానని ఆఫర్ చేసింది. ఈ ఆఫర్ నిరాకరిస్తే ఎక్కువ కాలం కటకటాల వెనుక ఉంచుతామని బిజెపి నాయకులు ఒకరు బెదిరించారు' అని కూడా చెప్పారు. చివరికి బిజెపి ఆఫర్ నిరాకరించిన కారణంగానే ఎక్కువ రోజులు జైలులో ఉన్నట్టు తెలిపారు.

500 మందికి పైగా ఇమ్మిగ్రెంట్ల అరెస్టు

- వందలాది మందిని తరలిస్తున్న ట్రంప్ సర్కార్

వాషింగ్టన్ : చట్ట ప్రకారం సరైన పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్నారన్న అభియోగాలతో 538 మంది ఇమ్మిగ్రెంట్లను అమెరికా అధికారులు అరెస్టు చేశారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన రోజుల వ్యవధిలోనే పెద్ద ఎత్తున అధికారులు చేపడుతున్న చర్యల్లో భాగంగా ఇటువంటి వారిని గుర్తించి, పంపించి వేసేందుకు చర్యలు చేపట్టినట్లు ట్రంప్ ప్రెస్ కార్యదర్శి గురువారం చెప్పారు. మిలటరీ విమానం ద్వారా వందలాదిమందిని తరలించినట్లు కరోలిన్ లెవిట్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చరిత్రలోనే అతిపెద్ద తరలింపు ప్రక్రియ జరుగుతోంది. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. చట్టవిరుద్ధంగా అమెరికాలో నివసించే వారిపై చర్యలు తీసుకుంటామంటూ ఎన్నికల ప్రచారంలోనే ట్రంప్ హామీ ఇచ్చారు. ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) ఏజెంట్లు స్థానిక కార్యాలయంపై వారంటు లేకుండానే దాడి చేశారు. సరైన పత్రాలు లేకుండా నివసిస్తున్నవారిని అదుపులోకి తీసుకున్నారని న్యూయార్క్ సిటీ మేయర్ రాస్ బారాకా ఒక ప్రకటనలో తెలిపారు. అదుపులోకి తీసుకునన వారిలో ఒకరు అమెరికా మిలటరీ వెటరన్ అని చెప్పారు. ఇటువంటి చర్యలు అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తాయన్నారు. అనంతరం ఐసిఇ ఒక ప్రకటన చేస్తూ 373 మందిని నిర్బంధంలోకి తీసుకున్నట్లు తెలిపింది. ఇటువంటి దాడుల వల్ల ప్రజల్లో భయాందోళనలు నెలకొంటాయని న్యూజెర్సీ డెమోక్రటిక్ సెనెటర్లు విమర్శించారు. విచ్ఛిన్నమైన మన ఇమ్మిగ్రేషన్ వ్యవస్థకు పరిష్కారాలు కావాలి కానీ భయంతో కూడిన ఎత్తుగడలు కాదని వారు ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

నిర్మాణ కార్మికులపై నిర్లక్ష్యం

- కేరళ మినహా ఇతర రాష్ట్రాల వెల్ఫేర్ బోర్డుల తీరు
- రూ.70 వేల కోట్ల సెస్ నిధులు ఖర్చు చేయని వైనం
- ఆర్టీఐ ద్వారా వెలుగులోకి..

న్యూఢిల్లీ : దేశంలో భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం విషయంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాల వెల్ఫేర్ బోర్డులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కేరళలోని వామపక్ష ప్రభుత్వం దీనికి మినహాయింపు. అక్కడ వీరి సంక్షేమానికి ఆదర్శనీయమైన చర్యలు అమలౌవుతున్నాయి. మిగిలిన రాష్ట్రాల్లో కార్మికుల సంక్షేమం కోసం వసూలు చేసిన సెస్ నిధులను సైతం ఖర్చు చేయడం లేదు. ఇలా వసూలు చేసిన నిధుల్లో రూ.70 వేల కోట్ల పైబడి కార్మికుల సంక్షేమానికి వినియోగించలేదని వెల్లడైంది. భారత నిర్మాణరంగ కార్మికుల ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి అర్కా రాజ్‌పండిట్ సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) కింద దాఖల్జేసిన దరఖాస్తుకు సమాధానంగా కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది.

నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం వారు పని చేసే యాజమాన్యాలు, సంస్థలు, కంపెనీల నుంచి సెస్ రూపంలో వసూలు చేస్తారు. ఇలా వసూలైన మొత్తాన్ని కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ విధంగా వసూలైన రూ.70,744.16 కోట్లను మాత్రం ఆయా రాష్ట్రాల సంక్షేమ బోర్డులు కార్మికుల సంక్షేమం కోసం వాడకపోవటం గమనార్హం. భవన, ఇతర నిర్మాణ కార్మికులు (రెగ్యులేషన్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ కండీషన్స్ ఆఫ్ సర్వీస్) యాక్ట్ 2005లో అమలైనప్పటి నుంచి ఆయా రాష్ట్రాల సంక్షేమ బోర్డులు సెస్ రూపంలో ఎంప్లాయర్ల నుంచి రూ.1,17,507.22 కోట్లను వసూలు చేశాయి. ఇందులో రూ.67,669.92 కోట్లను కార్మికుల కోసం కేటాయించాయి. ఎంప్లాయర్ల నుంచి సెస్ వసూలు చేసే అధికారాన్ని కల్పించే ఈ చట్టం 1996లో ఆమోదం పొందింది. నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డులను ఆయా రాష్ట్రాలు ఏర్పాటు చేస్తాయి. గతేడాది సెప్టెంబర్ 30 నాటికి దేశవ్యాప్తంగా ఉన్న 36 రాష్ట్ర సంక్షేమ బోర్డులలో 5,73,723 మంది కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

పెద్ద మొత్తంలో సెస్ ఎగవేత

బిల్డర్లు, ఎంప్లాయర్లు భారీ మొత్తంలో సెస్‌ను ఎగవేస్తున్నారనిఅర్కా రాజ్‌పండిట్ తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం వసూలు చేసిన మొత్తం నుంచి కొంత మాత్రమే రాష్ట్రాలు ఖర్చు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు తాము పొందాల్సిన ప్రయోజనాలను పొందలేకపోతున్నారని చెప్పారు.

చట్టం అమలులో కేరళ భేష్

దేశంలో ఒక్క కేరళ రాష్ట్రం మినహాయిస్తే, అనేక రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్రపాలిత ప్రాంత(యూటీ) యంత్రాంగాలు చట్టాన్ని అమలు చేయటంలేదని రాజ్‌పండిట్ చెప్పారు. గత 19 ఏళ్లలో మహారాష్ట్ర సెస్ రూపంలో వసూలు చేసిన మొత్తం నుంచి రూ.13,683 కోట్లను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేసింది. కర్నాటక (రూ.7,921.42 కోట్లు), యూపీ (రూ.7,826.66 కోట్లు)లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. కార్మికులకు నిర్దేశించబడిన ప్రయోజనాలను తగ్గించేస్తున్నారని తెలిపారు. వామపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులను మినహాయించాలన్న లక్ష్యంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డులను తిరిగి ఏర్పాటు చేయటంలేదని తెలిపారు. బోర్డుల వద్ద అందుబాటులో ఉన్న డబ్బును రాష్ట్ర ఖజానాకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

ఢిల్లీ ఆర్ట్ గ్యాలరీపై ఎఫ్ఐఆర్‌కు నో

న్యూఢిల్లీ : ప్రముఖ చిత్రకారుడు ఎంఎఫ్ హుస్సేన్ రూపొందించిన 'అభ్యంతరకర' పెయింటింగ్స్‌ను ప్రదర్శించిన విషయంలో ఢిల్లీ ఆర్ట్ గ్యాలరీ (డిఎజి) పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ పోలీసులను ఆదేశించలేమని ఢిల్లీ కోర్టు తెలిపింది. ఫిర్యాదుదారు అయిన ఢిల్లీకి చెందిన న్యాయవాది అమిత సచ్‌దేవా వద్ద తన ఆరోపణలను నిరూపించటానికి అవసరమైన అన్ని ఆధారాలు ఇప్పటికే ఉన్నాయని పేర్కొన్నది. ఈ మేరకు ఫిర్యాదు కేసుగా కొనసాగాలని పాటియాల హౌజ్ కోర్టు జ్యుడీషియల్ మేజిస్ట్రేటు సాహిల్ మోంగా ఆదేశించారు. 'ప్రస్తుత కేసులో కేసు అన్ని వాస్తవాలు, పరిస్థితులు ఫిర్యాదుదారునికి తెలుసు. ఢిల్లీ ఆర్ట్ గ్యాలరీ సిసిటివి ఫుటేజీ, ప్రశ్నార్థకమైన పెయింటింగ్‌లు ఇప్పటికే సీజ్ అయ్యాయి. ఈ దశలో, దర్యాప్తు సంస్థ వైపు నుంచి తదుపరి దర్యాప్తు, ఆధారాల సేకరణ అవసరం లేదు" అని న్యాయస్థానం తెలిపింది. తర్వాతి దశలో ఎఫ్ఐఆర్ అవసరమైతే, బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 225ను ఆశ్రయించొచ్చని చెప్పింది. గత డిసెంబర్‌లో డిఎజిని ఫిర్యాదుదారు సందర్శించారు. ఆ సమయంలో 'అభ్యంతరకరమైన' పెయింటింగ్స్‌ను గుర్తించారు. దీనిపై ఫిర్యాదు చేయటానికి పోలీసులను ఆమె ఆశ్రయించారు. అయినప్పటికీ.. ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. ఆ తర్వాత ఆమె డిఎజిని సందర్శించినపుడు ఆ పెయింటింగ్స్‌ను తొలగించారు. తాము అభ్యంతరకరమైన పెయింటింగ్స్‌ను ప్రదర్శించామన్న ఆరోపణను గ్యాలరీ అధికారులు తోసిపుచ్చారు. దీంతో ఈ విషయంలో బిఎన్ఎస్ సెక్షన్ 299 కింద డిఎజి ఓనర్లకు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

గళమెత్తిన సభ్యులపై వేటు

- వక్ఫ్ జెపిసి నుంచి 10 మంది ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ బోర్డు చట్టంలో సవరణలకు సబంధించిన మార్పుచేర్పులపై అధ్యయనం చేస్తున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)లో అప్రజాస్వామిక తీరుపై గళమెత్తిన ప్రతిపక్ష పార్టీలకు చెందిన 10 మంది సభ్యులపై వేటు పడింది. జెపిసి నుంచి వారిని సస్పెండ్ చేస్తున్నట్లు కమిటీ చైర్మన్, బిజెపి ఎంపి జగదాంబికా పాల్ ప్రకటించారు. శుక్రవారం నాటి సమావేశంలో వీరంతా గందరగోళం సృష్టించారంటూ ఆయన అభియోగాలు మోపారు. సస్పెండ్ అయిన ప్రతిపక్ష ఎంపిల్లో కళ్యాణ్ బెనర్జీ, ఎండి జవైద్, ఎ.రాజా, అసదుద్దీన్ ఒవైసి, నాసిర్ హుస్సేన్, మొహిబుల్లా, ఎం అబ్దుల్లా, అరవింద్ సావంత్, నడిముల్ హక్, ఇమ్రాన్ మసూద్ ఉన్నారు. బిజెపి సభ్యుడు నిషికాంత్ దూబే సస్పెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదించగా అధికార పార్టీ సభ్యులు ఆమోదం తెలిపారు. వక్ఫ్ చట్టాలకు సూచించిన మార్పులను అధ్యయనం చేసేందుకు తమకు తగినంత సమయం ఇవ్వడం లేదని ప్రతిపక్ష ఎంపిలు తెలిపారు. ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలోనే బిల్లును హడావిడిగా ఆమోదించాలని చూస్తున్నారని విమర్శించారు. టిఎంసి ఎంపి కళ్యాణ్ బెనర్జీ, కాంగ్రెస్ ఎంపి నసీర్ హుస్సేన్ మాట్లాడుతూ జెపిసి, దాని కార్యకలాపాలు 'ప్రహసనం'గా మారాయని పేర్కొన్నారు. శని, ఆదివారాల్లో జెపిసి మళ్ళీ సమావేశం అవుతుందని ప్రకటించినప్పటికీ, తరువాత చైర్మన్ ఏకపక్షంగా శుక్ర, సోమవారాలకు వాయిదా వేయడంతో ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అందరూ చర్చకు హాజరు కాలేరని, 25వ తేదీన సమావేశం ఉండదని తనకు ముందు రోజు సమాచారం అందిందని కళ్యాణ్ బెనర్జీ అన్నారు. సమావేశాన్ని 30, 31 తేదీలకు మార్చాలని ప్రతిపక్షం లిఖితపూర్వకంగా అభ్యర్థించినప్పటికీ చైర్మన్ పరిగణలోకి తీసుకోలేదన్నారు. జెపిసిలో ఏదీ సరిగ్గా జరగడం లేదని కాంగ్రెస్ సభ్యుడు ఇమ్రాన్ మసూద్ చెప్పారు. తీవ్ర గందరగోళం మధ్య జమ్మూ కాశ్మీర్, లడఖ్, లేహ్, కార్గిల్‌లోని ముస్లిం వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముత్తహిదా మజ్లిస్-ఎ-ఉలేమా చీఫ్ మీర్వాయిజ్ ఉమర్ ఫరూక్ జెపిసి ముందు హాజరయ్యారు. మీర్వాయిజ్ 'వక్ఫ్' చట్ట సవరణలను తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

అమెరికాతో చర్చలకు సిద్ధం

- రష్యా అధ్యక్షుని కార్యాలయం వెల్లడి

మాస్కో : అమెరికాతో వివిధ అంశాలపై చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ కార్యాలయం 'క్రెమ్లిన్' ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడేందుకు పుతిన్ సిద్ధంగా వున్నారని పేర్కొంది. వైట్‌హౌస్ నుండి ఆమోదం కోసం ఎదురుచూస్తున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ శుక్రవారం తెలిపారు. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపేలా చూసేందుకు సాధ్యమైనంత త్వరలో పుతిన్‌తో భేటీ కావాలని భావిస్తున్నట్లు గురువారం దావోస్ సమావేశాల్లో మాట్లాడుతూ ట్రంప్ తెలిపారు. అణ్వాయుధాలను తగ్గించే దిశగా కృషి చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. రష్యా, చైనాలు కూడా తమ అణ్వాయుధ సామర్ధ్యాలను తగ్గించుకోవడానికి చర్యలు తీసుకుంటాయని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా, పుతిన్ కూడా ఇదే ఆలోచనతో వున్నారని క్రెమ్లిన్ పేర్కొంది. ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ముందుగానే పుతిన్ అభినందనలు తెలియచేస్తూ, ఉక్రెయిన్‌పై, అణ్వాయుధాలపై చర్చలకు సిద్ధమని తెలిపారు. ఇరువురు నేతలు ముఖాముఖి సమావేశం కావడానికి ముందుగా ఈ వారాంతంలో ట్రంప్, పుతిన్‌లు మాట్లాడుకునే అవకాశం వుందా అని ప్రశ్నించగా పెస్కోవ్ పై రీతిలో స్పందించారు. 'పుతిన్ సిద్ధంగా వున్నారు, వాషింగ్టన్ నుండి సంకేతాలు కోసం ఎదురుచూస్తున్నామన్నారు. సాధ్యమైనంత త్వరలో అణు నిరాయుధీకరణపై చర్చలు పునరుద్ధరించాలని పుతిన్ కోరుకుంటున్నారని పెస్కోవ్ తెలిపారు. అయితే ఇటువంటి చర్చల పరిధి గతంలో కన్నా మరింత విస్తరించాలని, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి ఇతర అణ్వాయుధ దేశాలను కూడా కలుపుకోవాల్సి వుంటుందన్నారు. కాబట్టి ముందు మాట్లాడుకోవాల్సిన అవసరం వుంది. ఇప్పటికే అనేక రకాలుగా కాలం వృధా అయిందని పెస్కోవ్ వ్యాఖ్యానించారు.

అమెరికాలో క్విడ్ ప్రోకో !

- విరాళాలిచ్చిన కాలుష్య కారక కంపెనీలకు ట్రంప్ పట్టం
- పారిస్ ఒప్పందం నుంచి నిష్క్రమణ వాటి లబ్ది కోసమే
- సంస్థల అధినేతలకు కీలక పదవులు కూడా

వాషింగ్టన్ : అమెరికాలో క్విడ్ ప్రోకో వెలుగులోకి వచ్చింది. అధ్యక్ష ఎన్నికల సమయంలో డొనాల్డ్ ట్రంప్ ప్రచారం కోసం భారీగా విరాళాలు కురిపించిన వివిధ కంపెనీల అధినేతలు ఇప్పుడు కీలక పదవులు దక్కించుకుంటున్నారు. పైగా ఈ కంపెనీలన్నీ కూడా పర్యావరణానికి హానీ చేసే కర్బన వ్యర్థాలను వెదజల్లే శిలాజ ఇంధన పరిశ్రమలు కావడం గమనార్హం. వాతావరణ మార్పులకు సంబంధించిన పారిస్ ఒప్పందం నుంచి అమెరికా నిష్క్రమణ కూడా ఈ కంపెనీలకు లబ్ది చేకూర్చేందుకేనన్న విమర్శలకు ఇప్పుడు బలం చేకూరుతోంది. చమురు, గ్యాస్, బొగ్గు పరిశ్రమలకు చెందిన వారిలో కొంతమందిని పర్యావరణం, ఇంధనం, ప్రభుత్వ భూముల పర్యవేక్షణలకు సంబంధించిన కీలక పదవుల్లో ట్రంప్ నియమించారు. వాతావరణ మార్పులపై పోరాటాలను, ప్రచారాలను వ్యతిరేకించే మాజీ రిపబ్లికన్ లీ జెల్డిన్‌కు పర్యావరణ పరిరక్షణ సంస్థను నిర్వహించే బాధ్యతలు అప్పచెప్పారు. లిబర్టీ ఎనర్జీ కంపెనీ సిఇఓ క్రిస్ రైట్‌ను ఇంధన శాఖ పర్యవేక్షణ పదవిని కట్టబెట్టారు. ఈ దేశంలో ఇటువంటి పెత్తందార్ల ఆధిపత్యం బాగా పెరిగిపోతోందంటూ అధికారం నుండి వైదొలగే సమయంలో అప్పటి అధ్యక్షులు బైడెన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం కొద్దిమంది కుబేరులు, కార్పొరేషన్ల చేతిలో పెత్తనం పేరుకుపోతోందని ఆవేదన వెలిబుచ్చారు. గతేడాది ఏప్రిల్ నుండి ఇప్పటికే శిలాజ ఇంధన పరిశ్రమలకు చెందిన 15 మంది శతకోటీశ్వరులు తమ సంపదను 15.2 శాతం మేరా అంటే 40 బిలియన్ల డాలర్లకు పైగా పెంచుకున్నారని ఒక నివేదిక పేర్కొంది. గతేడాది ఏప్రిల్‌లో ట్రంప్‌తో జరిపిన సమావేశంలో వీరందరూ ఇంధన విధానం గురించి చర్చించారు. తమకు కావాల్సిన చర్యల గురించి మాట్లాడారు. కాగా, ట్రంప్ ఇప్పటికే ఆఫ్‌షోర్ డ్రిల్లింగ్‌ను విస్తరించే దిశగా చర్యలు చేపడుతున్నారు. పర్యావరణ నిబంధనలను బలహీనపరుస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను రద్దు చేస్తున్నారు. కొత్త పవన విద్యుత్ ప్రాజెక్టులను నిలుపుచేస్తున్నారు. చమురు పరిశ్రమ పెద్దలు వ్యతిరేకించిన చర్యలన్నింటినీ ఎత్తివేస్తున్నారు.

పతంజలి కారంలో పురుగుమందుల అవశేషాలు

- నాలుగు టన్నుల పొడి వెనక్కి
- ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆదేశాలు
- కొనుగోలుదారులకు నగదు చెల్లిస్తామన్న కంపెనీ

న్యూఢిల్లీ : ప్రముఖ కార్పొరేట్ వ్యాపారి, యోగా గురు రామ్‌దేవ్ బాబాకు చెందిన పతంజలి గ్రూపు విక్రయిస్తోన్న కారం పొడిలో పురుగుమందుల అవశేషాలు బయటపడ్డాయి. ఆహార భద్రతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్న నాలుగు టన్నుల కారం పొడిని వెనక్కి తీసుకోవాలని.. విక్రయించడానికి వీలు లేదని అహార భద్రత ప్రమాణాల రెగ్యులేటర్ అయినా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్-ఎస్ఎఐ) ఆదేశాలు జారీ చేసింది. పతంజలి తయారు చేసిన కారం పొడిలో కలుషితాలు, టాక్సిన్స్, ఇతర అవశేషాలు ఉన్నట్టు గుర్తించామని ఆ కంపెనీకి జారీ చేసిన నోటీసుల్లో తెలిపింది. ఇది 2011 నాటి ఫుడ్ సేఫ్టీ నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొంది. కాబట్టి నిబధనలకు అనుగుణంగా లేని, తయారైన కారం పొడిని తక్షణం రీకాల్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కారానికి పురుగు పట్టకుండా అందులో కలిపే మందును తాము నిర్దేశించిన పరిమితికి మించి కలిపినట్లు నమూనాలను పరీక్షిస్తున్న సమయంలో ఎఫ్ఎస్ఎస్ఎఐ గుర్తించిందని పతంజలి సంస్థ స్టాక్ మార్కెట్లకు ఇచ్చిన సమాచారంలో అంగీకరించింది.

దీంతో 200 గ్రాముల చొప్పున ప్యాకింగ్ చేసిన బ్యాచ్ నంబర్ ఎజెడి2400012 కలిగిన కారం పొట్లాలను వెనక్కి తీసుకోవాలని పతాంజలి ఫుడ్స్ నిర్ణయించింది. "మేము మార్కెట్ నుంచి 200 గ్రాముల కారం పొడి ప్యాకెట్లను వెనక్కి తీసుకుంటున్నాం. మొత్తంగా 4000 కిలోల కారం పొడిని రీకాల్ చేసుకుంటున్నాం. ఆ కారం పొడిని ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారులు తనిఖీ చేయగా క్రిమిసంహారకాలు మోతాదుకు మించి ఉన్నట్లు తేలింది. ఎఫ్ఎస్ఎస్ఎఐ నుంచి ఆదేశాలు అందగానే మేం మా డిస్ట్రిబ్యూటర్లను అప్రమత్తం చేశాము. ఆ కారం పొడి స్టాక్‌ను మార్కెట్ నుంచి వెనక్కు తెప్పించుకుంటున్నాం. ఆ బ్యాచ్‌కు చెందిన కారం పొడిని కొన్న వినియోగదారులు, సంబంధిత స్టోర్‌లో వెనక్కి ఇచ్చి డబ్బులు తీసుకోవాలని సూచిస్తున్నాం." అని పతంజలి ఫుడ్స్ సిఇఒ సంజీవ్ అస్థాన ఓ ప్రకటనలో తెలిపారు. ఇకపై తాము ఎఫ్ఎస్ఎస్ఎఐ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే మిర్చిని మాత్రమే కొనుగోలు చేస్తామని సంజీవ్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో పతంజలి ఫుడ్స్ రూ.8,198.52 కోట్ల ఆదాయం ఆర్జించగా.. 21 శాతం వృద్ధితో రూ.309 కోట్ల నికర లాభాలు సాధించింది. భారీ స్థాయిలో ఆదాయాలు, లాభాలపై దృష్టి కేంద్రీకరిస్తున్న పతంజలి సంస్థ వినియోగదారుల అహార భద్రతను మాత్రం గాలికి వదలడం గమనార్హం. ఎఫ్ఎస్ఎస్ఎఐ చర్యలతో శుక్రవారం బిఎస్ఇలో పతంజలి ఫుడ్స్ షేర్ ధర 1.90 శాతం నష్టంతో రూ.1,820కి పడిపోయింది.

దయచేసి గవర్నర్‌ను మార్చకండి!

- ఆయన వల్ల మా పార్టీ మరింత ఎదుగుతోంది
- ఆర్ఎన్ రవి తీరుపై స్టాలిన్ వ్యంగ్యాస్త్రాలు !

చెన్నై : తమిళనాడు గవర్నర్‌గా ఆర్ఎన్ రవిని మార్చకుండా ఆ పదవిలోనే కొనసాగించాలంటూ డిఎంకె అధ్యక్షులు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ శుక్రవారం ప్రధాని మోడీని, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఉద్దేశించి వ్యంగంగా వ్యాఖ్యలు చేశారు. గవర్నర్‌ను ఆ పదవిలోనే కొనసాగించడం రాష్ట్రంలో డిఎంకె మరింతగా వృద్ధి చెందడానికి సాయపడుతోందని వ్యాఖ్యానించారు. రవికి వ్యతిరేకంగా డిఎంకెకు చాలా అభ్యంతరాలు వున్నాయని, అయినా ఆయనను కొనసాగించడంతో తమ పార్టీ రాష్ట్రంలో అభివృద్ధి చెందడానికి దోహదపడుతోందని స్టాలిన్ అన్నారు. "గవర్నర్‌ను మార్చాలని కోరుతూ అసెంబ్లీలో ఎన్నడైనా మేం తీర్మానాన్ని ఆమోదించామా? లేదు, అలాంటి తీర్మానాన్ని మేం ఎన్నడూ తీసుకురాలేదు. ఆయన ఆ పదవిలోనే కొనసాగాలి. ఆయన వల్లే డిఎంకె బాగా ఎదుగుతోందని స్టాలిన్ వ్యంగాస్త్రాలు విసిరారు. చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కార్యకర్తలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల గురించి మాట్లాడుతూ, "సభ నుద్దేశించి గవర్నర్ సాంప్రదాయానుసారం ప్రసంగించాలి. ఆయన సభకు వస్తారు. మేం ముందుగా సిద్ధం చేసిన ప్రసంగం కాపీని ఆయనకు ఇస్తాం. ఆయన దాన్ని చదవరు, వాకౌట్ చేస్తారు. అదంతా ప్రజలు చూస్తూ వుంటారు." అని స్టాలిన్ వ్యాఖ్యలు చేశారు.

ఎన్‌పిఎఫ్ఎఎంను తిరస్కరిస్తూ అసెంబ్లీల్లో తీర్మానం చేయాలి

- ఎస్‌కెఎం నేతలు డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వ్యవసాయ మార్కెట్లను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఉద్దేశించిన జాతీయ విధాన కార్యాచరణ (ఎన్‌పిఎఫ్ఎఎం)ను తిరస్కరిస్తూ రాష్ట్రాల అసెంబ్లీల్లో తీర్మానం ఆమోదించాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌కెఎం నేతలు హన్నన్ మొల్లా, జోగిందర్ సింగ్ ఉగ్రహన్, రాకేష్ టికాయత్, రావుల వెంకయ్య, సత్యవన్, సునీలం మాట్లాడారు. శంభు, ఖన్నౌరి సరిహద్దుల్లో నిరసనకు నాయకత్వం వహిస్తున్న రైతు సంఘాలు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ విధాన ఫ్రేమ్‌వర్క్‌పై స్పష్టమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చారిత్రాత్మక రైతు ఉద్యమం తరువాత కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్న మూడు నల్ల చట్టాలను కొత్త వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదాతో ఇప్పుడు తీసుకొస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీలు ఈ విధానానికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించి ప్రధానమంత్రికి సమర్పించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 8, 9 తేదీల్లో ఈ విధానానికి వ్యతిరేకంగా పార్లమెంటు సభ్యులందరి ఇళ్లకు, కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 12న పాట్నాలో భారీ రైతు మహాపంచాయతీ నిర్వహిస్తామని అన్నారు.

అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలకు ఢిల్లీ హైకోర్టు నో

న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపికి ఢిల్లీ హైకోర్టులో పరాభవం ఎదురైంది. ఆప్ ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలను ప్రవేశపెట్టేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల నిర్వహణకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బిజెపి ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. అయితే కాగ్ నివేదికల విషయంలో ఢిల్లీ ప్రభుత్వం 'తీవ్ర జ్యాపం' చేస్తోందని జస్టిస్ సచిన్ దత్తా పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం ఆడిట్ రిపోర్టులను సభలో ప్రవేశపెట్టడం తప్పనిసరి అని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత విజేందర్ గుప్తా, బిజెపి ఎమ్మెల్యేలు మోహన్ సింగ్ బిస్తా, ఓం ప్రకాశ్ శర్మ, అజయ్ కుమార్ మహావార్, అభయ్ వర్మ, అనిల్ కుమార్ బాజ్‌పేయ్, జితేంద్ర మహాజన్ గత ఏడాదిలో ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. కాగ్ నివేదికలను ప్రవేశపెట్టడం కోసం అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని స్పీకర్‌ను ఆదేశించాలని కోరారు. ఢిల్లీ ప్రభుత్వం, స్పీకర్ తరుపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నానయని, ఈ దశలో ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ వాదనతో ఏకీభవిస్తూ కోర్టు బిజెపి పిటిషన్‌ను తోసిపుచ్చింది. కాగ్ నివేదికల ప్రవేశపెట్టడానికి అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ప్రస్తుత దశలో అవసరం లేదని పేర్కొంది.

భారత జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ
[illegible]

బహిరంగ ప్రకటన
[illegible]

[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
HCM లేదా EME లేదా MAV [illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

[illegible]

[illegible]	[illegible]
[illegible]	[illegible]

[illegible]

[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]

[illegible]
[illegible] NHAI, PIU- [illegible]
[illegible]

भारत निर्वाचन आयोग Election Commission of India

భారత ఎన్నికల సంఘం

99 కోట్లకు పైగా ఓటర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు

15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

25వ జనవరి, 2025

वोट जैसा कुछ नहीं वोट जरूर डालेंगे हम NVD2025

ముఖ్య అతిథి

శ్రీమతి ద్రౌపది ముర్ము

గౌరవనీయ భారత రాష్ట్రపతి

గౌరవ అతిథి

శ్రీ అర్జున్ రామ్ మేఘవాల్

గౌరవనీయ కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి (ఐ/సి)

కార్యక్రమం వివరాలు

- ఉత్తమ ఎన్నికల పద్ధతుల అవార్డులు
- డాక్యు - డ్రామా సిరీస్ ప్రోమో ప్రారంభం
- ప్రచురణల ప్రారంభం
  - భారతదేశం ఓట్లు 2024 - ప్రజాస్వామ్య గాథ
  - బ్యాలెట్‌లో నమ్మకం : భారతదేశపు 2024 ఎన్నికలను రూపొందించే మానవ కథలు

QR కోడ్‌ను స్కాన్ చేయండి & ఓటర్ల ప్రతిజ్ఞ తీసుకోండి

IVoteForSure లో
మీ సోషల్ హ్యాండిల్స్‌లో షేర్ చేయండి

ఓటింగ్ లాంటిది ఏమీ లేదు, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను!

CBC 52101/13/0060/2425

Follow us on FB.com/ECI @ecisveep youtube.com/eci @ecisveep Election Commission of India

Voter Helpline App

1950 Call Voter Helpline

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68